జ్జనులస్వాంతమునిశాంతమునీకుభవ । ద్విమతషడూర్మిషడ్భా వములకు
మీఱియువల వెలుఁగునినుదే । హముగసర్వగతునిగనొకనిగ నరయుజ
నులమదియిలునీకనె॥ సఖి॥ ౪

అనవరతయోగా భ్యాసబలము సదృఢీకృత । మనస్కులునిను
ప్రతినిమిషమును గనుగొనుచునఘులయిమించు । ఘనులహృత్సవజ
మున సీతాయుతుడవయి మొనసినవిహారింపు మదియనీకు । ననువై
నతావునినువర్ణింపఁజాల నంచుబలికి । వనజాక్షునీప్రభావముచేననువంద
బ్రహ్మఋషినయితిని । జననమాత్రమే జ్ఞానరుడనినిషాదపురిఁ బెరిగి
నిలుబట్టనెరిగిబో । యునెలతనొకతెనెనసికొడుకుల గనినేవారి బ్రోవ

జీవుల । మునిమిడి యమునివతెనెచంపుమ (ముచ్చులతేడఁడవ నెగడితి
వని॥ సఖ॥ ౫

ఈగతిచరియించ సప్తఋషు లాగమవేత్తలరుగ వారల। సాగిపో
నీకాగిననరిరి వేగనీవరగినీసుతుల । నీగరితలనునెమ్మినిబిలిచి భోగఫల
ములఁ బోల్కి దురితము । భాగములుగొమ్మనిమీవారి నాగరికమెఱిగిరా
మా । తోగర్వమెందుకనజనినే నాగరితనడుగనాలుబిడ్డలు । ముఁగ్గి
యడచినమొఱకునయిమఱలి యోగివరులనుగనియది దెలుపవినికడు ।
రాగిలియుపదేశమిచ్చి వారవలజనమరామరాయనివి । రాగి నైజపించి
తిపుట్టలు (పబలెనాదుతనువృపైననెముని॥ సఖ ౬

దాంతులగుసప్తఋషులువచ్చి దనరననుదెలుపభానుఁడు । మం
తుమీఱఁదమమునడచు(క్రియ వింతగావల్మీకము వెడలి । సంతసమునను
సంయములగని సద్భక్తి సలుపధీ । మంతుఁడవు బ్రహ్మఋషివైతివి -
దంతదీరెనువాల్మీకియని యంతర్హితు లయిరింతయును శేషాద్రీశనిను
మది నుతియించుఫలమిదియని । కొంతబాగడిసురనదికిచిత్రకూటగిరిన
డుమగృహముమసి । కొంతుఁడురచింప సీతాలక్ష్మణయుతుఁడై హరి
యుండెనచట॥ సఖ॥ ౭

౨౮. అసావేరి - ఆదితాళము.

పల్లవి-హృద్వనజార్చితరామాయా శ్రితజనాకల్పదామా। సద్వాఽచో
భిరామారామావినవె॥

అనుపల్లవి-అద్వాయముగ సుమంత్రుడరదముఁగొని యయోధ్యకరిగి -
దశరథునకెఱిగిరఘూద్వహుఁడు జానకీలక్ష్మణునను గూడి
గంగ కావలజనన్నృపుఁడు విద్వన్నుత రామచంద్రసీతా విష్ణో
జగత్ప్రభోవిధాతనినుమ । హాద్వైభవానుభవ యోగ్యుని।
నడలవాసెనాథునియడలెను॥ హృ॥

పుడమిజనులునినుదయగలవాఁడని పొగడఁగ వైకల్యమేటికి । అ
డవినీదుకోరికలన్నియు నేఁడకటా సాఫల్యమాయెను । వెడవెడ మేద్వాక
యుడుగుమనుచు నుర్వీసునిఁగౌసల్య దూరిన । నిడుదగన్నులనీరొడియు
నతనికా నుడియెహృదయశలమాయెను । పిడుగుపడినవానికొఁలవిఁ
జూడిన వడువుననేచెదుప్రాణముల్నిలదు । పడఁతవినుముపుత్రశోక
మునతనువు - వెడలుననుచునొకమునితిట్టెఁదొల్లి । కడఁకనేనుజని వేఁ
టలాడమునికొడుకొకఁడు రేయినదిఘటమునుముంచ । బుడబుడమన
గజమనిశరమేయన తండహాయతిననె జనపతి॥ హా॥ ౧

డాయఁజని యయోయని నేమునిపద తోయజములుదడివియో
ముని । నాయకనేనపరాధినిదశరథ నరపతిననినుడివిమ్రొక్కిన । సాయ
కవేదనకోర్వలేనునా జననీజనకులడవినెరలెద । రాయెడకేగుము వై
శ్యుఁడనఁగశరమ్ముఁబెరికివిడివిసేయక । తోయముఁగొనిచని హాకుమా
రకా హాయజ్ఞదత్తాయనిజీరువారి । కాయతమతివలఁగొనియుదకమొసం
గియయోధ్యావిభుఁడను దశరథుఁడదంతి । నేయమీతనయుఁడీల్గెననసీ
వు మాయటులనెసుతునెడబాసినపుడెచని । పోయెదవనిగెడసిరనిదెలిపి
మృతుఁడాయె హాహారీయనుచు నృపుఁడు॥ హా॥ ౨

మోదుకొనియహాయనికౌసల్యాదిముదితలువిలపింపవసిష్ఠుఁడా
దయితలవారించిశవము తైలముచేఁగ్రాగింపఁబంచటు । మీఁద భరతశ
త్రుఘ్నులబిలువనంపినత్వరదీపింపవారే । డోదినమేవచ్చియయోధ్యఁ
గనిభయ ఖేదములుజనింపఁబురజను । లాదరింపమియుఁగనియిదేమో
యని యంతిపురికేగి కైకకుమ్రొక్కిన । మోదమొదవిసుతుఁ గౌఁగి
లించితన పుట్టినింటిసేమ మరసెభరతుఁడు । మేదినీశుఁడేడని కైకనడు
గవిడి సీతారామలక్ష్మణులనీ । మీఁదిదయుచే నడవికనిచితిపతి మృతుఁ
డాయె నాసొలసెనతఁడు॥ హాద్వ॥ ౩

కోంతవడీకి సేదదేరిభరతుఁడు కోపదృష్టిఁజూచికైకా । శాంతమూర్తినిగృపాళునిశ్రీరామ చంద్రునడవిఁద్రోచివిభుపతి । హంతిప్రైతి వయయో నరకము నందుపడెదవే చీయనినే । నంతపాపకర్మకుకొడుకయితి నింకేలననుచు లేచిపోయి । కాంతుఁబాసిదన రెడుకౌసల్యను గాంచిపాదములపైఁబడియేడ్చిన । చింతయేమినీవు కైకకరుణను సీమంతుఁడవయితనిజననిపలుక । యింతికయికకృతమే నెఱిఁగినగురు హింసఁజేసిన ట్లనఁగౌసల్యా । కాంతతనయుఁగౌఁగిటనిడికొని యా క్రందించెమహారవమెసగఁగ॥ హా॥ ర

అపుడువసిష్ఠుఁడువచ్చిభరతుతో ననియెనగవ్రమేలాదశరథుఁ । డపరిమితసుఖము లనుభవించిదివి కరిగెజ్ఞానశీలజీవ్రుండు । చపలజన్మమృత్యురహితుఁడమలుఁడు శాశ్వతుఁడుతికాలబాధ్యుఁడు । కపటశరీర మొ జడమనృతమిందు కైకవికారమేలామూఢుఁడు । అపవిత్రమైనసంసార దుఃఖా హతులయి బాంధవులు దెగిరనిపొగలు । నిపుణుఁడు జీవితముచిగురాకుకొన నీరబిందువునుగాఁ దలచుననుచు । కృపచే నెఱిఁగింపనృపుని తనువగ్ని చేదహించిక్రియల్ చేసిసోద । రపురస్సరుఁడయి భరతుఁడు శేషగిరిపతి రాముని౦జూడదలంచె॥ హా॥ గ

౨౫. మంగళకౌశిక - అటతాళము,

పల్లవి-ఎలమిచేసేవింపవే శ్రీరాముని చెలిమిచేభావింపవేయోలలనా।

అనుపల్లవి-సలలితముగరామ చంద్రునిశ్రీపాద । జలరుహనిష్యంద స ద్భక్తిమకరంద॥ ఎలమి॥

చరణములు-భరతుఁడామీఁదట బంధుమిత్రమంత్రి వరసేనా పరివృతుడఁయికోసల । పురికిహారిని దేనుద్యుక్తుఁడయివసిష్ఠాదిగురుసజ్జనాన్వితుఁడయి కదలిగంగ । సరిదమలపులినాంతరములవిడిసెన । చ్చెరువం దిగుహుఁడు చెచ్చెరశరశరాసన । ధరుఁడయియోధులతోడఁదరమినడిచియితఁడు । పరమపావనుఁడేనిసురనది దాటింతు । హరికివంచకుఁడేని యరు

గనీశనివచ్చి। భరతు రామసేవానిరతు రాజ్యకాంక్షా । విరతుఁగని మెచ్చి యర్చించె కాన్కల మ్రొక్కి॥ ఎలమి॥ ౧

కూరిమిభరతుఁడు గుహునిమహామహుని । సారెఁగౌఁగిటనుంచి యచ్యుతు చెంత । జేరినట్టాత్మనెంచియెచ్చటనీవు శౌరినిఁబొడగాంచినా వనియతని । చే రాముఁడువిశ్రమించియున్నచో టారసితిలకించిమ్రొక్కి యచట । నా రాత్రియుండిమఱునాఁడుప్రొద్దునభా గీరథిదాఁటియరుదా రభరద్వాజ । శ్రీరమ్యచరణరాజీవ ములువలగొని । యారూఢితావచ్చు టంతయుఁదెలిపిన । త్కారములతనిచేఁ గాంచినాఁడచటశ్రీ । మీఱని ల్చిమునిచే దారిదెలిసివేగ శ్రీరాములుండెడి చిత్రకూటముఁజేరె॥ నెల॥

బలములభరతుఁడిమ్ములనునిచిగుహశత్రు । ఘ్నులురానడచితన పై పులకలునిండఁ । దిలకించెమునిధనమై భలసుమకు । ట్మలపాళికాఘ నమై శాఖిశాఖా । విలసద్ఘనాఘనమైమయూరకో । కిలకీరసేవనమై పా వనమైశ్రీ । యలరుపావనముపరిహసితానందనమచటహాల । కులిశధ్వ జనీలాబ్జరేఖలచాలుపోపోనుసీతారా । ములపాదముద్రిత స్థలులుగని హర్షాశ్రు । లలమికన్నులఁజార ఫలియించెనాదుకో । ర్కులునేధన్యుఁ డనై వెలసితినని యెంచి వినుతించిహరియున్న । నిలయముశుభలక్ష్మి వ లయముఁజూచెను॥ నెలమి॥ 3

వెలిదమ్మిఱేకులగెలుచుకన్నులవాని వెడదయురమ్మువాని నల్లని వాని । మొలకనవ్వులవాని సీతాలక్ష్మణులతోఁగ్రీడించువాని నారచీర ల జడలఁ దనరువాని నీరేడుజగములనేలినవాని రామునిఁజూచి । సలలి తభయభక్తి సంభ్రమాద్భుతములవలగొని తత్పాదనలినములపైహస్త ములుచేర్చిసాష్టాంగముగ మ్రొక్కికనులనం । గుళములొత్తుచుమేలు ద లఁచుభరతునికృపా । కలితదృష్టిఁగాంచి । కౌఁగిలించితోడల । నెలకొ ల్పిగుహశత్రుఘ్నులు నతులొనర్పఁగ । లలితుండుదీవించి వెలలేనిచ నువిచ్చె॥ నెలమి॥ ౪

స్వామి కౌసల్యాదిజనములు తా మ్రొక్కి వసిష్ఠమునిఁ గాంచి పూజఁ జేసి । భూమీశు నెచ్చరించి సేమముగ నీమీఁదిమమతమించి దశరథుఁ డుని । న్నేమదిలోనుంచిదివికరిగెనన వేమాఱుశోకించిగంగానదికి । రా ములందఱు వెంటరానరిగిస్నాతుఁడై ప్రేమఁదిలోదకక్రియలు దశరథున కు । సౌమిత్రియునుదాను జల్పికృతకృత్యుఁడై । నేమమున నాదినము నెఱవేర్చిమఱలినిజ । ధామముఁ జేరిసత్ఫలములందఱికొసఁగె । శ్రీమీఱ మన్నించె శేషగిరిప్రభుఁడౌ । శ్రీమహిలావిభుఁడీ లీలవినోదించి॥ నెలమి॥

౨౬. జుజావంతి - ఆదితాళము.

పల్లవి-వినవే దళదరవిందదళసుందర - విశాలలోచననిజకింకరజన భయమోచన ॥

అనుపల్లవి-మునుకులతిలక అయోధ్యకురమ్ము క్షమాపతివై మమ్ముఁ బ్రోవుము । ఘనయోగములు చేసిసుతులఁగాంచి తనయుల రాజ్యము నను నిచిపిమ్మట । వనమున కేగుట రాజధర్మమిటు వలెఁ జేయుము కైకదురితమతియై । యొసరించిన యపరాధ ముక్షమింపు మనిభరతుఁ డన్న పాదములకు మ్రొక్కెను॥ వి॥

చరణము-భరతునిరాముఁడుతొడపైనిడుకొని కరముబుజ్జగించి దశరథ । నరనాథుఁడునన్నరణ్యముపట్టి పదునాల్గేండ్లువసించిమీఁదట । పురముఁ జేరుమనెనంతదనుకేనిను ధరణిఁ గావఁగబంచినాఁడిది । యిరువు గమునునెరవవలెనన భరతుఁడింది రేసుఁ గాంచి జనకుఁడు । కరటికాముకుఁ డుభ్రాంతుఁడతనివాక్యమనృతమనవత్సాదశరథుఁ । డరయసత్యవాది యతని దూరకు మనినసామిమునినై సేవనమునఁ । జరియింతు నీవుధర యేలుమనుఁడు హరియదేటితగవటంచనెను నీ । చరణముల్ గొలిచివత్తు ననిన దాశరథివల దయోధ్యకుఁబొమ్మనెఁ దమ్ముని॥ వినవే॥ ౧

శ్రీయెల్లనయోధ్యయెల్లఁ దనువుత్యజింతు ననుచులేచి భరతుఁ డు । ప్రాయోపవేశమునకు కుశభూశాయియైనఁ జూచి రాముఁడు మా

యు కేయనిఖిలగురునికను సైగఁ జేయనతం డేచి భరతుని । డాయబోయి
సౌవాక్యముతండ్రి మాయలుబోఁద్రోచివినునా । రాయణుఁడచ్యుతుఁ
డీరాముఁడు బ్రహ్మచేతఁబ్రార్థితుఁడై రఘుకుల । తోయధిఁబుట్టెనురా
వణాదులను దునిమివచ్చెనన నతఁడద్భుతముగ । శ్రీయుతు నయుతుఁడై
పాదుకలర్థించ రాముఁడొసఁగ మౌళినిడుకొని । తోయజాక్షుసమయాతీ
తమైన వేయనలమునఁజొచ్చువాఁడననె భరతుఁడు॥ విన వే॥ ౨

కైకసాశ్రుజలనయనయై శౌరి నిమంతనమందురామా । నీకపరా
ధముఁజేసితిఖిలనై నింతపడితనెందుననుదయ । చేకరుణింపుము నీమహా
మహిమ శ్రీనివాసముందు యెఱుకగు । గాకరుఁడవగుణుఁడవువిష్ణుఁడవ
వ్యయుఁడవునీయందులోకా । నీకముల్ నీదుమాయచేజనన నిలయ వి
యములను జెందును । నీకస్యము లేదు ఇంద్రజాలికుని తెఱఁగునమాయా
మనుజతనువు । చేకొనినటియింతునీవునీచేలోకులు ప్రీతులై చరింతు
రుది । వాకసకార్యమొనర్చితినీమా యాంకళామోహితాత్మనై నేనుననె॥
విన వే॥ ౩

పాహిపాహి దేవదేవనమోఽస్తుపద్మనాభసీతానాయక। మోహా
మనెడి ముడివిడుమనిజనని బొగడనతివాత్రావనుఁడగు । శ్రీహరిచిఱున
గవు దొలుకఁబలికెను చెలఁగిధీసమేతనిజమే యు । దాహరించితివినిర్జర
కార్యార్థము నేనీచేతనిటుల । వ్యాహృతముగ బలికించితినీకుభ వములే
దెదనన్ను దనుపుము । ద్రోహము స్నేహములు లేదితనికని దుష్టులునను
దెలియలేరనిసఖగ । వాహనునకు మ్రొక్కికైక వీడ్కొనె వరసేనా
యుతుఁడై భరతుఁడుచని । మోహనముగ నంది గ్రామమున సుబాహు
కంతలుంతనుని దలఁచుచుండెను॥ విన॥ ౪

కుండలిశయానుఁ డిచటజనసం కులమని భూమిసుతాలక్ష్మణు ।
లండదండలను నడువదండకారణ్యముఁజొచ్చి సీతాశ్రితుఁడై యుండె
డియత్రిమునికి మ్రొక్కిన నతఁ డొసఁగెనర్ఘ్యముజితాహితున కఖండ

భక్తి ననసూయకుజానకి దండమిడనభిమతార్థసిద్ధి । దండిగననిదీవించి యి
చ్చె కుండలయుగమవనీతనయకు । మెండుగ జతుర్దశాబ్దములకుకా శ్మీ
రచందనాద్య లంకారములు । నిండుమనంబున నొసఁగెననసూయ నృ
పలలాముఁడగు రాముడత్రిముని । మండలా ఖండలునితోడఁ దత్వ..మ
హిత గోష్ఠినుండెసమరస నుతుఁడై॥ విన వె॥ ౫

భాషాపతీసుతుఁడగు శ్రీరాముని భయభక్తులు మీఱఁజేరియ ।
శేషభువనములు సృజించి యువిపోషించుటకు సుదా రాకృతులను। వే
షధారివలెఁ బూనెదవునీవు రోషదూరారామాయా । యోషామణి యఖి
లముభ్రమించునది యెదుగునీకు వీరాధివీరా । దోషాచరహారచాపద
శన పోషితమునిసవనా యనికడు । భూషించె లక్ష్మణుఁడునాచేసి మ్రు
గఁబలుకఁబడిన యీచరితమాంధ్రి । భాషనధ్యాత్మరామాయణమున
బరగనయోధ్యాకాండము రంచించె । శేషాచలపతి పేరనతనికృపచే
సుబ్రహ్మణ్యకవీంద్రుఁడు ముదమున॥ విన॥ ౬

శ్రీమదధ్యాత్మరామాయణ కీర్తనలు - అయోధ్యాకాండము.

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదధ్యాత్మరామాయణ కీర్తనలు.

అరణ్యకాండము.

---

౨౭. దేవగాంధారిరాగము - ఆదితాళము.

పల్లవి-శ్రీశేషాచలవాసునివినుతి-సేయనెవరికైనఁదరమా ఉమా॥

అనుపల్లవి-శ్రీశుఁడత్రిముని చేఁ దారెఱిఁగిదినేశోదయకాలమునఁగదలసీ।
తాసుమిత్రిసుతులతో మద వేదండపుండరీకానీకచమ। రీ
శశవరాహమహిషశరభకపీ వృకాదిమృగభయదమైఖగకు
లా। వాసమై ప్రచండమాదండకా వనముఁజొచ్చియను।
జునితోననియెను॥ శ్రీశే॥

చరణములు-మనుజాశన కంటకావృతాధీనము మనమతిప్రయ
త్నముగభూ। జనఖేటముల్గాంచుచు జనకజముందఱ వెనుక రామల।
క్ష్మణు లిరువురు జనికనిరియసురనా ఘునిమానిఖగవ్యాధుని విరాధుని।
ఘనశూలముద్రిప్పుచు వాఁడువచ్చి కట్టలుకఁ మీరెవరని యడిగిన।
వినురాఘవులము దశరథవిభుపనుపున సుజనులఁబ్రోవ ఖలుల జీవ।
ధనమునుగొనవచ్చితి మనఁబ్రితికెడి తలంపుగలిగిసలలననొసఁగి చనుఁడ
నికదియ మహాసిచేరాముఁడా దనుజకరచరణశిరములు వరుసనఱికె
శ్రీరామునిఁగౌఁగిటఁ జేర్చె సీత చెలఁగెదుందుభి రవమువిరులుగుఱిసెఁ
దోరముగాఁగదు శృంగారముగాసారెకునచ్చరలాడరి పాడిరి। చేరికిన్న

రుల్విరాధుఁజంపుట చేరాజిలిరరికరిహారియైనహారి । దారుభూషణద్యుతి
న సమధృతిసు తారశుభాకృతి నమలాంబరభృతి। తారాపథమధ్యగుఁడ
గుకవిగతిఁదనరిచక్రిధరుని శౌరిని గని । కోరికదీఱవినమ్రుఁడయి మ్రొ
క్కి-గుణాఢ్యవిద్యాధరుఁడమర్త్యాసు । భూరిశాపముననున సురనైతినిదె
ము క్తినీనలననగుటనెవిరాధుఁడు॥ శ్రీ॥ ౩

భవరోగవైద్యదముకర నమోధవళాంబుజాక్ష నినుదలచుచుఁగ
ను । చువినుచునునుతుచు నంటుచును నవిరళముగ మ్రొక్కుచునుం
డఁగఁజే । యవలెనామనోనేత్రశ్రోత్రజిహ్వాకరశిరములు రామతారక
నామ । భవనుతయనిపలుక హరివగుచునాభక్తి దుర్లభంబదీనీకుఁగ్గలెఁ
బ్రవిమల సుజ్ఞానినైతి పవనవినిప్రకటసుగుణభద్రా రామభద్రా। రవి
కులవరాళియుఁ జేరె శరభంగాశ్రమునియుఁగనె సీతానుజుఁడగు॥ శ్రీ॥

చూచియెదుర్కొని పాద్యమొసఁగియ చ్యుతుసుఖాసీనుఁజేసి
పూజించి । నీచమతుల్ఘన సంసారరతుల్ ఓచిత్తజజనక నినుదెలియలే।
రురుతరమగు నీకటాక్షముననినుఁ జూచితినేని యఘములబోఁద్రోచితి
య।హాంచిత్రిమనుచుఁ బలికిశరభంగ యోగితారువుల్ ప్రోవిడియనల
ము । చేసితాదరికొల్పి యందురికెసీ తాచంపకగంధియుతు హృద్గ్రం
ధీ। మోచను విశాలలోచనుమానస మునంమునిచి ముక్తతనుఁడయ్యెఁ
దటి । వేచిదండకావాసులైనమును లాచతుర్భుజునిఁ జేరఁజనిపొడ
గనిరి॥ శ్రీ॥ ౪

మ్రొక్కిరఘూత్తముఁడు మునులారాసుఖ ముగదామీకనినర
క్కసులచేఁ । జిక్కితిమి బాధలస్రుక్కితిమి గ్రుక్కసమముఁబ్రోవుము
నుచురాముని । కక్కడనున్న కపాలముల్ చూపి వెక్కసమునవృద్ధజ
నులమునులఁ । జక్కఁజేసిరింతయు దైత్యకృతమే శరణు మామొరాలిం
పుమనిన విని । యుక్కడంతుదానవులననియభయ । మొసఁగెమునుల
కెల్ల . మదిరంజిల్ల । మక్కువతో భరతాగ్రజుఁడునిలిచె మాగృహమ్ము

లందుఁ గొన్నేండ్లచట । నక్కఱతోఁజని కనియెసుతీక్ష్ణుఁ డనుమునీం
ద్రుఁడు పరబ్రహ్మమూర్తియగు॥

౨౮. మంగళకౌశిక - ఆదితాళము.

పల్లవి- వీనులవిందుగవిన వేయాచరితమిమ్ముగను
అనుపల్లవి-శ్రీనివాసునిఁబూజించి సుతీక్ష్ణుఁడుసం మానముగాంచి నా
నందుడై పలికెను॥ వీనుల॥

చరణములు-రామసీతారక నామమంత్రజపము । నేమమునఁజేసితి నీర
జాక్ష।శ్రీమహీళాధీశ శివవిరించిసేవ్య । కామసంసారసాగరతరణచర
ణాయని॥ వీనుల॥ ౨

సతిసుతాదిఘోర సంసారాంధకూపపతితుఁడనై।గతిగానని ననుగని
నిర్హేతుకదయా మతినై నీవేవచ్చితివనెనుసంయమి । సకలభూతమాన
సాలయుఁడవైననుఁ బ్రకటించినిన్ను జ పముసేయని।వికలుల మాయావి
వశులఁగాఁజేతు।వకటనినుభజియించ నఘముబాయునువనెను॥ వీనుల॥ 3

విశ్వసృష్టిస్థితి నిలయములకజహరి । విశ్వేశరూపముల వెలయు
దీవుహరి।దశ్యోఁడనేకపా త్రములఁగనఁబడుభంగి శాశ్వతుఁడవిదిమూఢ
జనులెఱుఁగరనెదపసి॥ వీనుల॥ ౪

పరమేశప్రకృతికిఁ బరుడవౌనీదివ్య।చరణములంటిదృ క్స్వాం
తములకుగో । చరుఁడవుగావైన హరినీనామస్మరణ । పరమతులకెపు
డుగను పట్టుదువనెమౌని॥ వీనుల॥ ౫

రూపాద్యుపాధిదూ రుఁడవైనమాయానట । నాపాదితమౌని
మానవరూపముఇది । గోపాడగంటిస్మర కోటిసుందరముశర।చాపాన్వి
తము కరుణాశయనేత్రమనెనుముని॥ వీనుల॥ ౬

స్మితలలితాస్యముసీతా యుతమజినాంబరమ । జితముసౌమి
సే వితపాదముల । ప్రతిమమసితోత్పలా భముమద్భాగధేయ ।
శాంతమగునీశు భాంగముగంటినని॥ వీ॥

దేశకాలకర్త్రా తీతవిజ్ఞానముఖ । లేశనీరూపమతి హితమమలము
ప్రాశరహితమ[illegible]ప్ర కాశమునిఖిలావ । కాశముచిద్ఘనా కాశమనీ
పొగడమునిః । ఈరూపుభావించి యికనొకటినామనసు । కోరలేదని
నమునితోరాముఁడుచె । న్నారఁగఁబల్కెమునినాథనీమదిమత్సమా
రాధనమువిని ర్మలమాటెఱుఁగు మననె॥ వీనుల॥ ౯

మీనంటిభక్తులఁ బ్రోవవచ్చితినన్ను భావించివినుతించి సేవిం
చిమా । కీవేగతియనువారి కెపుడుఁజూపట్టుచుఁ । గోవిదుఁడవీవుము
క్తుఁడవైతివనేఁజక్రి॥ వీనుల॥ ౧౦

ఈపావనస్తోత్ర మెవరుపఠించినఁ బాపత్రియమ్మును బాపుదు
రు । దీపించిమద్భక్తి దృఢమౌసుజ్ఞానము ప్రాపింతురు పరమ । పద
మనెనురాఘవుఁడు॥ వీనుల॥ ౧౧

మనమగస్త్యునిఁజూడ జనవలెననిసుతీక్ష్ణయుతుఁడై సీతాలక్ష్మ
ణులతోడఁ జనియగస్త్యానుజుని గనియనలశేషశై । ప్రలనివాసుఁడగస్త్యా
శ్రమముఁజేరి వినుతించె॥ వీనుల॥ ౧౨

౨౯. నవరోజురాగము - ఆదితాళము.

పల్లవి- వినవేతరుణీ శ్రీరాముని-వినుతగుణస్తోమునిసుచరిత్రము

అనుపల్లవి-ఘనమైన షడృతుఫలసుమశోభనమై రాజితబహువిహగస్వ
నమై తగునగస్త్యునితపోధనమై నరసురమనోసురంజనమై
తగునగస్త్యునితపో । వనమినకులమణిగనిమెచ్చిసుతీక్ష్ణనీగు
రునకుమారాకదెలుపుమనె॥ విన॥

చరణములు-స్వామి మహాప్రసాదమని సుతీక్ష్ణుఁడగస్త్యుని డా
యఁజని మ్రొక్కియ । హాహామహాత్మసీతాలక్ష్మణులతో రాముఁడిట
కువచ్చినాఁడనిన మాని । యామాటవిని హెచ్చియదురేగిహరికి శ్రీ
మీఱనఘార్ఘ్యమిచ్చి తోడితెచ్చి । రామా యంబుజహితకులాబ్ధిసో
మా నీలవారివాహస్తోమ । శ్యామా శ్రీరామాహృదయామాభిరామసం

గర । భీమాపాలకడలికడనజు చేమునుబ్రార్థితుఁడవైదశరథునినోము
పంటవై పుట్టితివనినుతించె । సకలభువనసృష్టికి పూర్వమునం దొకఁడ
వై నిరుపాధికుడవైయే । వికల్పములేక యున్ననినుజెందిమూల ప్ర
కృతియైన నీమాయయవ్యాకృత । మనఁగ ప్రకటమై సృజనసేయమ
హా తత్వమున నొకటిగలైమునిగేయదానిక । హంతినమకమై యొకటి
జనించెగుణాత్మకమై యహంకారముఖ । రకమ య్యెనుదానివలన యు
క్తమై తన్మాత్ర భూతేంద్రియా । త్మకమయ్యెనన్నిటికి సూత్రాత్మకమ
గులింగమొదవెనందవిరా । టుకలిగిజగములఁ గడుసృజించె వనెముని॥
వినవేతరుణీ॥ ౨

నీవురజస్సత్త్వతమో గుణముల నేర్పునను గాని బ్రహ్మవిష్ణుమహా।
దేవరూపములఁగ్రీడింపుచు జగదుదయ స్థితిలయమును చేయుచుందువు।
మాయాగుణభేద భావాభావములనొందవు అవస్థాత్రయములఁ । గే
వలుఁడవైకనుగొందువుసాక్షి విచిన్మయుఁడవు । దేవాధిదేవయో మహా
ను భావా యెపుడుసృష్టిలీలకు । గావాం ఛింతువపుడుమాయను నీ
వం గీకరించిగుణవంతుని । కేవ్రివనుందువామాయ వి ద్యావిద్యలురెం
డైన దనరువిద్య । యమృతకరమ విద్యమృతవరమనెనుముని॥ వి॥ 3

వినుమవిద్యనొందినఖిలులగుదురు విద్యనెనయనమరులౌదురది
నీపా । దనలినభక్తి చేఁగానిదొరకనేరదు గనుకనీసేవఁబూనియతడె।
ఘనుఁడుకమలజానిపాదసేవకు మొనయనివాడజ్ఞానిస్వప్నమునందైన
ను । కనరా దతనికీముక్తిమార్గ । మనరా బుధులువేయునేటికిఁ । దన
రా రనుమోక్షము బుధ । జనరా జతోడనగతిననిమును । లనరా జన
గర్వమోహమద । గుణరహితులుశమదమయుతులుసర్వ । జనహితు
లుభగవద్భక్తిరతులననెతపసి॥ విన॥ ౪

ఏయుపాయముననైననీయందుఁ । దోయజాక్షునా కుపపత్తి
గలుగఁ । జేయుమునిరతము నీదర్శనముసఫలమై । చెలఁగెనాజన్మము

నేఁ డునాశ్రితువులెల్ల । శ్రీయుక్తములారయఁ జూడునాటనుండినేఁ । జే
యుతపమునకు నీడు నీపాదార్చనముగ । దోయి సీతతోఁడనీవహి శా
యి నామదినిల్వుమెందుఁ । బోయి గావుననుని ర్మాయి స్మృతిగలుగ।
జేయునతసుఖ దాయియనుచుఁ బొగడియతఁయ । సాయకతూణీరచా
పకృపాణ సాధనములగస్త్యుఁడు రాఘవునకొసఁగె॥ వి॥ ౫

మేదినిభార హరణార్థము ఈమేనుఁమూనినా వుగావున రావ।
ణాదులజంపు సొమ్ము పంచవటీగౌతమీనది చెంతఁదనరారు రెండు
యోజనము । లమీఁదసది చెలువ్రమీఁఋనఁటకొన్ని నాళ్లువినోదింపు
ముదవుచేకూరగ మా । కాంతావినోదిగర్వితదనుజజయవి భేదీయో
గిజనానందా । పాదీనిరతముజగ దాదీసత్యవాదీయఖేదమణీ । వేదియ
నిపల్కు కుంభభవు పాదములకు నతుండై శేషశైల । వాసుఁడవలఁజ
నె నవనిజానుజులతో॥ వి॥ ౬

౩౦. దేశీయదేవగాంధారిరాగము-అటతాళము.

పల్లవి-చానరోవినవే శ్రీరామ - చంద్రునిచరితమురసభరితము
అనుపల్లవి-శ్రీనివాసుఁడుతో ్రివఁబోవుచోఁబర్వతశ రీరునిజటా। యువు
నిగనిసౌమిత్రితోఁబలికెను॥చాన॥

చరణములు-విలుదేలక్ష్మణా పీనిఁబోలియింతుపీఁడసుర। నలెను
న్నాఁడనిన నామాట వినిఖగరాజు । అళుకుచునిచ్చో టరామా నీవు
శ్రీరామానీవు । అలుగకుభవత్పితృసఖుఁడను జటాయువనువాఁడనా
హైటయఁ। బలుకవే యనుడుకౌఁగిట నలమియతనికి హారి సెలవొసఁ
గె॥ చాన॥ ౧

భానువంశవహాళి పంచవటిగౌత మీనదీతటమునం దుఁజేర న
చ్చటరా । మానుజుఁడనువొం దుపర్ణశాలలు ఆపర్ణశాలలు । పూని
రెండురచించెనొకశుభ మైనలగ్నముసీతాయుతుఁడై నరేంద్రుఁడచటని
లిచి యులరుచునుగడపెమూఁడు నెలలు॥ చాన॥ ౨

కందమూలముల క్ష్మణుడు దెచ్చియున్న । ముందరనిడి చరణ
ములఁ గొల్చుచు రాత్రు । దెల్ల జాగరణ ముల్సేయుచును సేయుచుని ।
ల్లందిశములుఁ బూనిసేవా నందుఁడై యుండి యొకతఱిఁగని । మందహా
సవదనార విందుఁడగు రాఘవునకనియెను । మోక్షకారణమా మొద
లితత్త్వమంబు జాక్షుసీవనిననే నుదెలియఁగోరితి । రక్షించు మీకన్న
దేశికులు లే రక్షయజ్ఞాన విజ్ఞానవిరాగయుతమనిదానిఁదెల్పు। మోక్షణం
బయునననుజున కిట్లనెనుదాశరథీ ధీనిధి॥ చాన॥ ౪

వినుమాయస్వరూపమువివరించి వెనుకసంవిద్రూపుఁదెలిపెద
ను । ఆత్మయయిన యీతనువె యాత్మగానేననిదోఁచుటేమాయ । అ
నఘ దానివలన సంసారమా యావిక్షేపావరణము । లనెడు యీరెం
డామా య కాకృతులనె రాముఁడనుపుగ॥చా॥ ౫

పరగ జగములింగాద్య బ్రహ్మాండముగ విక్షే పముసృజించె
మించియా । వరణముపరమాత్మనావరించి జ్ఞానరూపమైజ్ఞానరూప
మై । పెరసెఁద్రిడహియనిభ్రమసిన ట్లురుమాయచేనైనజగములుపర
తత్త్వమునఁగలదను టరయనవిచారమనెరాముఁడు॥ చా॥ ౬

కలలోఁగన్న వస్తువుల వలెనెసత్తుగాదఖిలములు మహేంద్రజా
ల । ముసంసారమనేబలుచెట్టునకుమూల ముదేహమేనవిదేహమేనని ।
తెలిపితవాంత్రిభూతహ్మా దిందిృయాహంకారబుద్ధి ప్రకృతులు నహంత
యుననువన జెలఁగునన్నిటికాత్మసాక్షియనె॥ చా॥ ౭

జ్ఞానమునకునహంకార మానదంభజయములుక । మానుటబు
జుభావముసేవించి భక్తి చేసిజగద్గురునిదైవముగాఁగ నెన్నుట । మేనిదోస
ము లెఱుఁగుటతనుమ నోనిగ్రహణము ఈషణావిరతి । బూనినాయంద
నన్యం బయినమతియునునాధనములనె॥ చా॥ ౮

ఆసలన్నిటిజ్ఞానాగ్ని చేదునిమి సచ్చిదానంద చైతన్యమిముతొన
ని తెలిసి । భాసిల్లుజెసౌజన్యము వాఁడె ధన్యుఁడు । డాసియనుభవము

గురుశాస్త్రాభ్యాసమునఁగనిజీవపరులవి । లాసవైఖరులఁగూర్పదొ లం
గుమాయయిదెము క్తియనె॥ చాన॥

మచ్చరణస్మృతిలేని మనుజులిదిచెందలే । రచ్చపుతమములో
నజ్యోతిలేకగన । వచ్చునేయేరికైనఁ గాఫునననన్ను గానఁగ । న్నిచ్చఁద
లఁచువారలకుని మ్మావిద్యయొరులకీవలదని । హెచ్చుగాఁదెలిపె శేషగి
రీశుఁడనుజునకుముదమొదవఁగ॥ చా॥ ౧౦

౩౧. అఠాణరాగము - ఆదితాళము.

పల్లవి-వినఁగదవేమద వేదండగమన । మన సార సనేత్రుచరిత్రము॥
అనుపల్లవి-మనుజాశనికా మరూపిణియుశూ । ర్పణఖయనెడుమా నిని
వచ్చియపుడు । గనుఁగొనెరఘువ రునిజగద్గురుని॥ వన॥

చరణములు-ఆదరహాసమామహోల్లాస మాదరస్మేరకటాక్ష
విలాస । మాదరదళితాబ్జాస్యవికాస మాయిందిరాసఖీసుఖనివాస ।
మైతనర్చుయురముసుందర మైయలరునుదరమునఆనతజన । ఖేదములన
డఁచిమోదములనొసఁగఁ గాదగుచరణపల్లవములు । ఆమీాదటనఖసౌ
ష్ఠవములుజిగి । పోదియిడుతొడలచందమురామునిపాదపద్మముల
యందముగని । యాదానవిమదనాశుగములచే నదరిచెదరి దనుజారితోఁ
బలికె । ఎవ్వరుమీారుపేమిమీాపేరు లివ్వనికిఁలనేతెంచినారు । ఎవ్వరి
కుమారు లీచెలువారు జవ్వనియెవ్వతె నిన్ను వేమాఱుఁ । బువ్వవిలు
కేళిఁగలయఁగఁ బూనినానుబాళినన్నేలుము । నవ్వగాదనఘనా పేరుశూ
ర్ప ణఖ, నిన్నేకోరి యిటవచ్చితి మదనుజుఁడిదిగోకనుఁగొను మీాసతినే
ననల సాక్షిగాను ఘనతఁ బెండ్లియాడినానటు। వెనుక దీనితోడి యీా
పోటికి మొనసి నీవు నో పుడువె సౌమిత్రి । నెనయు మనినఁ జని వేడి
న నతఁ డనియె లలన నను గూడిననీ । వును దాసి వపుట నిజ మనరా
మునియొద్ద కేగి యదిఘనాకృతిఁగనలి సీతపైఁజన లక్ష్మ । ణుఁ డసి గొ
ని ముక్కుఁ జెవులు కోసెనక్కసికి॥ వినఁగ॥ ౩

అఱచుచుఁ బారి యది ఖరునిఁ జేరి । మొఱపెట్టసురారి భూరి
రణభేరి । పరఁగఁ గదలి శూర్పణఖచే దారి । నెఱిఁగి బలములరి ము
రినడచె మీఱి పరుల. వచ్చుట గని యనుజుని ధరణిజనుఁదోడ్కొని య
గ్గిరి గుహ । కరుగఁబనిచి రాఘవుఁడు ధనుశ్శర వర కరుఁడయి బలువీ
రుల దార్కొనె । ఖర దూషణ త్రిశిరులు దాఁకిరి హరిపైఁజనునే నుఁగు
లు నాహరి । మెఱయసేన నొకపగలునఁ దెగ । నటికి నారాయణాస్త్ర
మున రాముఁ । డరులదొరలఁ దలల దొరుల నేసెనిలపై॥ విన॥ ౮

తమ్ముఁడు వచ్చి సీతను దోడి తెచ్చి । యమ్మెయి నన్నసాహస
ము మెచ్చి । నెమ్మినుండె సుఖమ్మున హెచ్చి । యమ్మది రక్కసి య
టలంకఁ జొచ్చి । పమ్మి రావణు చరణములఁ బడి వగవనతఁడు కరుణఁ
జెలిఁగాఁగిటఁ । గ్రిమ్మి యిదే మన రామలక్ష్మణులు కాంతారసీమ మె
లఁగ రాముని కలికి చెలువలరి చె । లఁగఁగా నీకిమ్మన నన్నిటుచేసిరి నీ
తమ్ము లిందుకై పోలసిరి యనిన । కొమ్మనూరార్చిర క్షోవిభుఁకు రా
ముని । నిమ్మహి శేషగి రీశునిగాఁ దలఁచె॥ వినఁగ॥ ౯

౩౨. ఘరజు - రాగము - అటతాళము.

పల్లవి-ఇంతిచెంగల్వ బంతిచెలువల మేల్బంతిగుణముల దొంతి
వినవే శ్రీ

అనుపల్లవి-కాంతుఁడు డీకొను ఖరదూషణాదుల నా । వంత లోపలఁ
జంపనెంత వారు నరులని । చింతించి దశకంఠుఁ డసురుల
శిక్షింపఁజక్రి యిన కులమున మంతు కెక్కఁజనించె శ్రీరా
మాఖ్య బ్రహ్మాది నుతుఁడయిమనె॥

చరణములు-ఐన గానిమ్మని శ్రీ హరి చేతఁబొలిసితే । మానుగ
వైకుంఠ మందిరమేలుదు । నే సతని గెలిచితి నేని రాక్షస రాజ్య ।
మీనేల గలదనుక నేలుదు ననిదలఁచి । భాను నిభమగు రథమెక్కి

విధి పూని ప్రేరేప దుర్మతివై । రాముగత హృదయుండయి చనియెను
రావణుండు మారీచు నింటికి॥ నిం॥ ౧

వచ్చిన దనుజేశుఁ జెచ్చెరఁబూజించి। వచ్చిన పని దెలుప వలె
నన్న మారీచు । మచ్చికచేసి రావణుఁడు పలికె రాముఁడు । హెచ్చి
కానకు దశరథేశుఁడు బంపంగ। వచ్చి మునులకు నెల్లనభయం బిచ్చి
మన ఖర దూషణాదుల । వధించినాఁడట రాముని సతినిదెచ్చి యేలు
దునన నతండనియె॥ నిం॥ ౨

రాముఁడు నరుఁడని రావణతలచేవు । శ్రీమహావిష్ణువు సీత మ
హాలక్ష్మి । యీమేను బూని నాఁ డిచట నిను బోరిగొన । నామహా
త్ముని వెనకు టదియే మృత్యువు వినువి। శ్వామిత్రుక్రతువున సుబా
హునిఁ జంపి రఘుపతి నన్నుశరమున । నీమహోదధివైచె బ్రిదికితి నే
మి సుకృతముకతననో యనె॥ నిం॥ 3

హరి నన్ను బొలియింప నవతరించిన ట్లయితే । వెరచితేఁ జం
పక విడుచునా లేలెమ్ము।మెరసి నీవు మాయా మృగమై రాఘవుల స।
త్వరముగ భ్రమియింపు ధరణిజ నేఁదెత్తు। మరుమాటలాడనినుఁ జంపు
దు మారీచయని రావణుండన । వెరచిహరిచేఁ దెగినమోక్షము వీనిచేఁ
బడనేలని కదలె॥ నిం॥ ౪

పదియాఱువన్నియ బంగారువలెఁదనువు । పొదలమేనిపై వెండి
పువ్వులవలె చుక్కలు। గుదిగొన మణిరుచులఁగొమరారు కొమ్ములు।
కొదమ రత్నము లనఁగా గొరిసెలు దనరఁగ। నుదుట నీలముల వలెఁ
గనగవ యొప్ప మారీచుఁడు లేడియై। కదలి శేషగిరీశుఁ డగు రాఘవుఁ
డున్న పంచవటిఁ జేరెను॥ నిం॥ ౫

33. నాయకిరాగము - ఆదితాళము.

పల్లవి-దీన భక్తజన సౌఖ్యదాయకి ప్రాణనాయకి వినవే
అనుపల్లవి-భానుకులుఁడు ఏకాంతమున సీత తో దిట్లనె రావణాసు

ర్యుఁ డిదె నినుఁ గొనిపో నరుగుదెంచె నీవంతర్హిత వై నీదగు
ఛాయామాత్రము నిలుమీ నిను వర్షాంతమునందు పొందు
వాఁడననట్ల నిల్చెసతి॥ దీన॥

చరణములు-చెలఁగు కపటమృగముఁ జూచి మాయాసీత దీనిఁ గొనితెమ్మనినశౌరి విలునమ్ములు గొని చనుచు జానకిని గొలిచి యుండు సౌమిత్రి నేనీ లేడినికలితనము మీఱదెత్తు ననిన లక్ష్మణుఁ డిదిమారీచుఁడు చేయు పోకలు వల దీ కార్యము పూనఁగా న గారిస్తుత యన నిల్వ కేగె హరి॥ దీన॥ ౧

సర్వపూర్ణుఁడయ్యు నచలుఁ డయ్యును సాక్షియయ్యు లోకానుసారియై పర్విడి మాయామృగము వెంటఁదగిలె భక్తపోషణుండనెడి నుడి విదితముగా నుర్వీతనూజ కోరికదీర్చక నుద్దండాటవి రఘు వీరుఁడు చని దుర్వారామర్షణుఁ డయి మృగంబు నుర్వింబడ నేసె నిశితాస్త్రమున॥ దీన॥ ౨

త్రుళ్ళడంగి కపట రూపు చెడి మారీచుఁ డొరలుచో హా లక్ష్మణా చెల్లరేనన్ను బ్రోవుమని చక్రిచీరినటులఁ గూసి నార్తరవమున నిలపైఁ ద్రెళ్లుచు మహీశు సన్నిధిచే ముక్తిం జెందె నచటనార్త ధ్వని విని తల్లడపడి భూమిజ రాముఁడాప దంబొందెను జను లక్ష్మణా యనెను॥ దీన॥ ౩

మూఁడుజగము లసికి దొడరినసురా ముఁడుభయమూర్తుఁడౌనె చెలియ తెలియకనాడితివను మఱఁదిని యతివ సుజను లాడ రాని మ్మాటలాడ నాతం డది వినఁగూడక హరీ యనుచు నన్న చనిన జాడం జన రావణుఁ డిష్టము చేకూడె ననుచుఁ జేరెను మౌనియై ని గూఢాత్మాకృతియై ధరా సుతను॥ దీన॥ ౪

పూజచేసి సీత పలికె మహా పురుష నిలువు మత్పతి వచ్చు దనుక నా జనకజ గని మీరెవరు దెలుపు నాతి యనిన యయోధ్యాధి

పతి యగు దశరథరాజు కోడలను రాముని భార్యను లక్ష్మణుడను తమ్ముడుదానును వసి రాజీవాక్షుడు పదునాల్గువత్స రంబుల్ నిల జనకాజ్ఞ వచ్చెననె॥ దీన॥ ౫

నిన్ను విందు సన రావణుడ నా నెలవు లంక దను జవిభుడ జగములనన్నిటిని గెలిచి నాను ననుఁబొందు నరునిపొందు నీ కేంచుకన విని భయంబున నన్నెలత యోరి ఖలుఁడ నిను రాముఁ డస్త్రాహతుఁ జేయు నని రావణుఁడెన్నికఁ బదితల లిరువై కరంబు లిమ్మైతగ రథ మందు సీత నిడె॥ దీన॥ ౬

అలఘుగతిని బోవ శేషగిరి నిల యా హరీ రామ లక్ష్మణాయ నుచుఁ। గలికి విలపింప విని జటాయు వది దెలిసి వచ్చి రణమొనర్చి కూలెను గిరినలె। గులుకుచు దశాస్యుడరుగ గిరినైదు గురు కపులను గని తొడవుల్ ముడి యిడి। చెలి వైచెనచట లంకాపురంబుఁ జేరి యశోక వని సతి నిలిపె॥ దీన॥ ౭

3౮. లలితపంచమి రాగం - ఆదితాళము.

పల్లవి-ఓవనితా మణిరో వినవే నొకటి దలఁచే॥ నోవని॥

అనుపల్లవి-వేవచ్చు లక్ష్మణుని వీక్షించి హరి మది। నే సాక్షినౌదునైన నీ జగము మాయా మోహ। వ్యాసంగ మొందఁ జేతునని యెంచి। హా సామిత్రి హా సీత నచట డించి నత్తురాతప్పుఁ। జేసితి వింక నేమిసేతు ననిన రాముని గని యతఁడు పలికె॥ నోవని॥ ౧

చరణములు-ఆర్తనాదము విని యావనిజ నన్నుఁ బొమ్మన్న। నార్త రక్షకుఁడతని కడలకు మనిన। నార్తిచే వినరాని మర్వార్తలాడ నీమార్గాన ఆర్తినై వచ్చితి నన్ను మన్నింపవే యో దయానిధి యనె॥ నోవని॥ ౨

ఆమీాఁదఁ బర్ణశాల కరిగి సీత లేకున్న । రామ చంద్రుఁడుశో
కవా రాంబునిధి మునింగి । తా మహామహుఁడయ్యు నిర్గళిత దుఃఖరా
శి యయ్యుఁ బామరులకుఁ జూడఁ జింతా పరవశుఁ డైనట్లు విలపింపఁ
దొడఁగె॥ నోవని॥ ౩

హా పూర్ణ చంద్రానన హా చకోరాక్షి యింత । కోపమానా
తోఁ బలుక కున్నా వేమి । ఓపరమ సాధ్వి యింక నేనె ట్లోర్తు నిమి
ష మొకయుగ మాయెఁ । బాపపు దైవ మింత పగవాఁ డా యెరుగన
ని వనితను వెదకె॥ నోవని॥ ౪

వెదకుచు రాఁగా హత పక్షుఁడయి పడియున్న । పతగేంద్రుఁ
గని లక్ష్మణా పరికించితే!అతివ నీతఁడు మ్రింగి హతుఁ డయినట్లున్నాఁ
డు వీని । ధృతిచేఁ జంపుదు విలునమ్ములు దెమ్మన రామనే జటాయు
వనె॥ నోవని॥ ౫

హరిహరి యని డాయ బోయి యతనిచే దద్విధ మెల్ల । నెఱిఁ
గి పక్షిరాజుమై కరమున నిమిరి । పరగబోధించిన రామా హరి పర
మాత్ముఁడవు నిన్ను । కరమర్థిఁ జూచితి ముక్తి గంటిననిప్రాణముల్విడి
చె నతఁడు॥ నోవని॥ ౬

ఛితిపేర్చి పులు గుమేనుశిఖచేదహించె నంత ధృతశంఖచక్రగ
దాబ్జా న్వితుఁడయి హితుఁడయి । నతుఁడయి రుచిర తనుఁడయి పర
మ విమా నా రూఢుఁడయి జటాయు । వతిభక్తి శేషాచల పతి యా
రాముని నుతియించఁ దొడఁగు॥ నోవని॥ ౭

౩౫. చూర్ణిక - జటాయుస్తవము,

శ్రీమ దగణిత గుణమణి గణాలంకృత రుచి రచిత శుభస్వ
రూపం; సకలజన భయావహా దజ్ఞాన జనితకలుషాంధ తామిస్రనివా
రక భవతారక దీపం; అనుపమాద్భుత మహాత్రితాపంహత దీన జన
తా మనస్తాపం; కరధృత విధి తామోఘ శరచాపం జగదుదయస్థితి

సంహారా విర్భావ తిరోధానాది మహామాయా వినోద నిదానం;
అంగీకృతరంగ న్మంగళా భంగ తుంబురు నారద సంగీత వీణా మృదు
గానం; భూత భవిష్యద్వర్తమాన కాల త్రయీ బాధ్యమానం, అస
మానం; అక్షీణ కటాక్షవీక్షణ రక్షితదాక్షాయణీ ప్రముఖ నిఖిల భ
క్తజన సమూహం నిర్గళిత సకలసందేహం, దుర్వారోర్వీభరణ హరణ
నిర్వహణ చరణ లీలా మానవ దేహం నిరీహం; శ్రీమత్కరుణావలో
కన మాత్ర క్షుభిత ఫాలాక్ష చతుర్ముఖాది సర్వ సుపర్వా ఖర్వ ఖేదం,
నిరంత రామనస్క సమాధి పరిపూర్ణ పరమ యోగీంద్ర హృదయ
సరసీరుహ కర్ణికా పరిస్థిత విగత జగత్పవిత్రీకృతాద్భుత ప్రభావ భా
సుర వియన్నదీ జనక విభవాభి శోభిత కిసలయమృదుపాదం, సమస్త
జనానుమోదం; నతజన సంతత సకల కల్యాణగుణ సంపాదం, దళ
త్పుండరీక పత్రజైత్ర విపులతర మనోహరవిలోచనం; శిలామయ
మానినీ యోషా ఘర్షణ దోష విమోచనంకుముద బాంధవ కిరీట ప్ర
చండ కోదండ ఖండనోద్దండదోర్దండదోషాకరాస్యం దేవతా సార్వభౌ
మం; రవికుల పయఃపారావార పరిపూర్ణ సోమం; గర్వితపూర్వగీర్వా
ణ వాహినీ సందోహ కఠిన కంఠ లుంఠన గళచ్ఛోణితా రుణిత సహ
స్రకర సహస్రకోటిప్రభా భాసమాన మహాభూత భయంకర సురర్శా
భిధానావక్ర చక్రాయుధా భిరామం; మారీచ సుబాహు విరామం.
హారహీరనీహారకర్పూరసుధాసార డిండీర శర స్నీరద శారదా నార
దపూర్ణిమాచంద్ర చంద్రికా ధిక్కార దశదిగ్వ్యాపిత ధవళ యశో
ధామం; శ్రీరామం జనన మరణాది ఘోర సంసార మహాగహన
దావ దహనాయ మాన సకలజగజ్జేయమాన పావననామధేయం సూ
రి జన భాగధేయం ఇంద్రనీలమణిప్రతికాశాతిస్ఫుట సుందరకాయం-
రమాకాంతా కుచకుట్మల తటి చర్చితపటీర కుంకుమ సంకుముద మి
శచ్చందన పంక ముద్రితశోభన విశాల వక్షసం హత ఖరదూషణాది

రాక్షసం రూక్షేక్షా శిక్షితపక్షం ప్రపన్నావన దీక్షం పరధన పరదా
రా విముఖమునిజనసేవ్యం దుష్టజన దుర్విభావ్యం. ప్రణవైక సంస్త
వ్యం, ప్రతిపీఠికాశ్రావ్యం; విలూనదంభాభిమాన సదా భువన సం
స్తూయమానమానవవపుర్నిర్మాణా సమానమానస సరోవరముహురు
ద్గత సముత్తుంగాఖండానందం వీచీ పరంపరా లీలా డోలాందోళితచి
న్మయరాజహంసం, రాజకులావతంసం; రత్న ప్రభా చకచ్చకిత
చామీకరచారుకిరీట కుండలం, పోషితాఖండలం; గుణత్రయ శక్తిత్ర
యమూర్తిప్రియానువృత్తం, కరుణామయచిత్తం; పనసామ్రకదళీక్ర
ముక ఖర్జూర జంబు నింబ జంబీర పున్నాగ చంపక మధూకవకుళా
శోక తమాలసాల రసాలాది కోరకిత పుష్పిత ఫలిత లలితమహామహీ
జ కుహరాంవిరాజిత రత్నచ్ఛవిచ్ఛటాలంకృతసానుప్రదేశ నిరత స
ముత్పతన్నిర్ఝరాకళితప్రశస్త సమస్తవిలాసోల్లసిత శేషాచల శిఖర
మధ్య సువర్ణప్రాసాద విహరణశీలంతోషితాశేష భూపాలం; సురా
సురయక్ష రక్షోరగ గరుడగంధర్వసిద్ధ సాధ్య కిన్నర కింపురుష విద్యా
ధర చారణాప్సరో బృందరచిత బహువందనం; భక్తచందనం; రఘు
నందనం; త్వాం భజామి.

౩౬. శహాన - అటతాళము.

పల్లవి-కోరి కూరిమి మీఱి కౌమారి ఖ - రారి చరితము వినవే

అనుపల్లవి-శ్రీరాముఁడు జటాయువు భక్తికిమెచ్చి। మీఱఁగఁ గైవల్య
మిచ్చి యావలఁ జని పెచ్చి

చరణములు-సానుజుఁడై సీతనరయుచు రాముఁడు జని ఘోరా
కారుఁడైన రక్కసునిఁజూచి మానధనుఁడా లక్ష్మణునితోడఁ బలికెను
వీని బాహువులలోన నిప్పుడు మనము। పూని చిక్కితిమి కన్నులుఁ
గాళ్ళుఁ దల లేదు వీని కేరని తెగువలోన రాఘవులిరువురు। వాని

యోజన దీర్ఘ భాహు ద్వయముఁ దెగనఱికినఁ గబంధుఁడుదాని కద్భుత
మంది మీరెవ రేనెఱుఁగ ననఁజకి పలికెను॥ కో॥ ౧

దశరథసూనులము రామలక్ష్మణులము తండ్రియాజ్ఞ వనమున
నుసీతతోఁడ । వసియించియుండగాము వంచించియెవఁడో నా వామాక్షిఁ
గొనిచనెను వెదకుచువచ్చి । వెస నిన్నుఁగంటి నీవెవండనిన గంధర్వ
విభుండజుని వరమునను జరజీని యగు । కోసరిఋష్టావక్రముని గనుఁ
గొనిసేఁ దిన నసురగ నగుమని త । పసి శపించె విమోచనము రఘుప
తిసేయుననెను దైత్యుఁడు॥ కో॥ ౨

దనుజతనువుగాల్చు మెఱిగింతు సీతా వృత్తాంతము నన్నిట్లుసే
యమెఱుఁగరుడీని । ననననురాకృతి విడిచి దివ్యగంధర్వుఁడై వినుతిం
చె హరినిమాయ మానవకాయ । అనఘుడుష్టనిగ్రహార్థముబూనితివి
పరమాత్ముఁడవు దైవరా య సన్మునిగేయ । మనోరాగగోచరు జన
నా దినిధనుఁడవఖిలసాక్షివి । చిద్ఘనానందమయుఁడవు రఘునందన
వందనములు చేకొను నే॥ కో॥ 3

రూప రహితుఁడ వయ్యు రెండు రూపములు గల వోపరమ
పురుష నీకుస్థూలసూక్ష్మముల । ప్రాపున జగములు గలుగువెలయు
నడఁగు నీపాదమాన పరా కు హిరణ్యగర్భ । ఏపునసూక్ష్మమై విరాట
మవు స్థూలమై దీపించె నదిమాకు దెలియునుమును లలమట । కో॥
ధ్యానము సేయఁగ విరా ట్పురుషుఁడనధారణా శ్రియుఁడయి । చేపట్టి
రాముని తనువె సుమ్మఖిల జగముల ననెఁ గబంధుండు॥ కో॥ ర

వానిజ్ఞానము మెచ్చి వరదుఁడు పలికెను వరమా నీపావనస్తవ
ము నుడివిన వినినగాని, వారికి సిరులుఁ గలుగు దురితముదొలఁగు గలు
గదెన్నఁడు భయమని సెలవియ్యగానె రావణుఁడను రాక్షసుఁడు సీత
ను లంక లోనుంచి నాఁడే దినము శబరివద్దకి జనుఁడా నెలఁతచే సక

లమును విన గానగు ననుచు గిన్నరుడు చనె । భానుకులమౌళి శే
షాచల పతి మతంగాశ్రమముచేరెను॥ కోరి॥ ౫

౩౭. మాంజరాగము - అటతాళము.

పల్లవి-హితమతిసతీ పార్వతీ యీచరితము వినవే

అనుపల్లవి-రతిపతి శతాధిక రుచి రాంగులా రామలక్ష్మణుల । నతి వేడ్కజని యానం దాబ్ధి దేలి శబరియెదు ర్కొనెను॥ హిత॥

చరణములు-పద యుగళి మ్రొక్కి పాద్య మొసగి । తదం బుకణార్ద్రసదమల సర్వాంగియై హరి దర్శన । ముదితవిరోచన జిత సారంగియై రాఘవులను స । న్మృదు ఫల గంధమాల్యములఁ దృప్తు లఁజేసి హృదయముల । ముదమొదవ బలికెను రాముతో శబరికర ఘటితాంజలి యగుచు॥ హిత॥ ౧

నిను కని ధన్యనై తనరితీ ఖలుల దునుమగ మునుల మనుపఁగ దశర । థుని సుతుఁడై నారా యణుఁడ జనియించుదు । వనినాగురుడు సువ్రతుఁడై దెల్పెను మతంగ । ముని యదినేఁడునిజమాయె శరణు శరణు దైవరాయా । వనితను హీనకులజను నినుఁదెలియఁజాల నన రాముఁడు పలికె॥ హిత॥ ౨

కుల నామా శ్రమాదులు హేతువులుగావ । బలనను దెలియఁ గ భక్తియొకటి వినాగఁజన దాన తపో మంత్ర । ములు భక్తిహీనము లైన నిష్ఫలములు గనుక । దెలిపెద భక్తిమార్గము సులభ మగు న పవర్గము । తొలుత సత్సంగతి యావల సత్కథాలాప గుణరతులను నేను॥ హిత॥ 3

ననుఁగొనియాడుటయు ఘనగురుసేవ యు । మ నియమాదుల ను నను బూజించుట । ననుభజించిన వారలను గని సంభావించుట సకల భూతములఁ । దనుగాఁ గని శమదమములు నెనయుట విమల చ

త్తములను వివరించుటయు నివి నవవిధభక్తు లనిమరల హరిపలికె॥ హిత॥ ౪

భావము సజ్జనసేవ పదిలమైనదినీకుఁ । గావునను జూడఁగాఁగలిగె నిఁక జానకి తెరఁగు వేవేగమెజూడగా । దెలుపుమనసతిని రావణుఁడెత్తుకొని వేగ లంకకుఁ జనె మహాభాగా । దేవాదిదేవనీకుఁ దెలియని దిగలదే యనుచు జెలి పలికె॥ హిత॥ ౫

పంపానామ సరో వరతటిఋశ్యమూకాద్రిపైఁ । బెంపునను గ్రీవుఁడున్నాఁ డతని సఖ్యము చేయుఁ । డింపున నతఁడు దోడ్ప డునని తెలిపి శబరి । తెంపుననచటఁజితిఁజేర్చి దేహముచిచ్చుతోఁగూర్చి సొంపున శ్రీవిభుని దలఁచుచు దను వెడసి పరమపదమున కరిగె॥ ౬

ఈరఘువర స్తవము నెవరు పఠించిన వినిన । వారి కోరినకోర్కెల నిచ్చు శేషాచలేశుఁడు కృపను । ఘోర దురితములనుబుచ్చునివి జయాకరము । సూరిజనా నందకరము దారిద్ర్య సంకట హరము అరణ్యకాండముశ్రీ మీర సుబ్రహ్మణ్యకవి తెనుగించె॥ హిత॥ ౭

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు అరణ్యకాండము.

సంపూర్ణము,

శ్రీవేఙ్కటేశాయనమః

శ్రీమదధ్యాత్మరామాయణ కీర్తనలు.

కిష్కింధాకాండము.

౩౮. మారువరాగము - ఝంపాతాళము.

పల్లవి-శ్రీహిమాచలవరసుతా యీకత స - మాహితమతివై వినవే

అనుపల్లవి-మోహనాబ్జోత్పలా - మోదయుతమై విమలమైహంసచ
క్రవాకాదివిహగకులకో । లాహలమైపన సామ్రి వకుళ
కందళితతరువిలసిత తీర । మై తగు పంపాతటిని డాసి । సా
హస క్రమ కళాకు శలులగు రాఘవులు స్నాన । పానము
లుచేసి శ్రమముఁ బాసియలరిరి॥ శ్రీహి॥

చరణములు-వరఋశ్యమూకాద్రి సరణిఁదప్పకనడుచువారి శర
చాపధరుల నృపవరుల మరుజటావల్కలం బరులఁజూచి వెరగొంది
సుగ్రీవుఁ డరులని తలఁచిమంత్రి । వరుఁడైనహనుమంతు వారికెఱు
గఁగఁబనుప నెఱవడుగైచని మారుతి శిరముపోక రామునియంఘ్రిల
నతుఁడై జగదుదయ స్థితులయ కరణ శీలురై పురాణ పురుషులై తన
రు । నరనారాయణులో గాక మీరెవరని యడిగెను॥ శ్రీహి॥ ౧

వినులక్ష్మణా యితని ఘనవాక్పటిమంబు వినుతశబ్దశాస్త్రిమత
మైశ్రుతిహితమై విని చెనని హరివటువు నతిమైత్రితోఁగనినే దాశరథి
వినురాముఁడందురునా యనుజుఁ డితఁడు లక్ష్మణాఖ్యుఁడు సీతయను
నా వనిత మున్నెసితఁడు । నడవుల చరింపుమజ్జనకుశాసన మున వచ్చి

చపలటిమండ । దనుజుఁ డెవఁడోకన్నెఱఁగిసీత నెత్తుక చన్న దానివ కెదము నీవెవరో । తెలుపుమన రాముఁడు । వానరేంద్రుఁడు సుగ్రీవాఖ్యుఁడీగిరినమాత్యులుఁ । దానున్నారువాలికి భయపడి మహానుభావా ననుమీపాలికిఁబంపె । నేనుసుగ్రీవు మంత్రిని వాయు సుతుఁడ హాను । మానాహ్వయుఁడ సూర్యసూనునకు నీకుఁజెలిమి । మానితముగనుజేసెద ననుటకు రాఘవులు ననుమతింపవారిఁదనమూపుపైనిడ తెచ్చిభానుజుకెఱుఁగచేయఁజెలంగిరామునిపాద పద్మములకెఱగి తరుశాఖపీఠ మిడియెనతఁడు॥ శ్రీహి॥ ౩

రామాభిగమనంబు సౌమిత్రిచేఁ బ్లవగ రాజు విని రిపు విఘాలా వగవేల భూమిసుతజూడ యేలీల నైనం దెత్తు స్వామియొకదనుజుఁడొకసతి నెత్తుకొని పోవ । భారమై తొడవు లిటు పాఱవైచె నని యియ్య రాముఁడు గని హా సీ । తా యనివిలాపింపఁ । బామరుని రీతిదైన్య పడఁ దగదని విరజుఁ డా మహామహుని దెలిపి యగ్నిసాక్షి । కముగ బాణిమాణికములు చేసికొనిరి సఖ్యమునకై॥ శ్రీహి॥ ౪

మయసుతుఁడు మాయావి వాలి ననిఁబెనఁగి । పుయిలోడియసుర తొలఁగి గుహఁజొఱ నిర్భయుఁడై వానితోడ జెలఁగి యచట । దయచే నన్నుంచి పోయి మాసెలకురాకున్న । లయమాయెనన్నయని వలఁచి గుహాను శిలదోచి । భయమునఁజని యది దెల్పసచివుల్ ననుఁగపి పతిని జేసిరరిఁ । బొరికొని మాయన్న వచ్చి ప్రియనురాజ్యమును గొనిననుఁ । దరిమిన శేషగిరీశ అదిమొదల్ ఇచటనునికి యునె నినజుండు॥ శ్రీహి॥ ౫

౩౯. కళ్యాణి రాగము-అటతాళము.

పల్లవి-తగ వినవే యీచరిత్ర దళ - త్కంజ దళ మంజు నేత్రా॥
నగవిభేదన మణి చయ కాంతి స్ఫుట సుగాత్ర స్తుతి
పాత్రా॥

అనుపల్లవి-పగఁబూను రవిజుఁ గని హరి నీ పగతుఁ డని మొనను బలాధికుఁ డగు వానిఁ గెలువ నెట్లగు నని । యతఁడన్న బలమెన్నఁగఁ డఁగెను॥ తగవిన॥

చరణములు-దుందుభి యనెడి దనుజుఁ డాహవ దోహలత మహిషరూపుఁ జెంది వానిని దొడరంగఁ గొమ్ముల సందెడలఁ జీల్చి యతఁడేపు । మఱిందించి కాలఁదన్నిన త ద్రక్తమిాఁగిరి నెఱయ వాలిని ఇందురాదల పగులు' నని శపి యించెను మతంగుఁడనె గపిపతి॥తగవి॥

అది మొద లిచటనుండు నభయత ననఘ దుందుభి శిరంబు । అదె యోజనము చిమ్మినవాలి సని గెలుతు వన విని ముదంబు । గదుర పదియోజనాల్ చిమ్మినఁ గని సప్తతాళ పత్రములంత । గదిమి యొకమఱి గోయునటుల వి చిగుము మన హరి నగివిలుఁగొనియె॥తగ॥

శరమొకటి శ్రీరాముఁడేసిన సప్తతాలములఁ దుౖంచి । గిరిధరాతలరసాతల ముల నెఱఁగి పొదిచేరెనదిగాంచి । తరుచరాధిపుఁడురాముని పా దముల కలరుచు మ్రొక్కి శరణని । చరా చరమూలమైన పరా త్పర వస్తువని పొగడఁ దొడఁగెను॥ తగవిన॥ 3

నా పూర్వపుణ్య ఫలముజగ న్నాథ నిను గనుట నేరు । ప్రాపనితలంతు నినుసంసార నివృత్తికై గనులఁ జూడు । శ్రీపతి సతిసుతధనము కాం క్షించి బుద్బుద సమంబది నీపాపు పెన్నిధి పేదకబ్బిన పగిది నేఁగంటినని నినజుఁడు॥ ౪

తుణ మెవఁడు నీయందు మది నిశ్చలముగా నుంచునాని । గన మోహ లత సమూలములం దెగు నిను రామరామ యనువారి । వినుతించి బ్రహ్మహత్యా శత మణఁగు నిఖిల బ్రహ్మమనితో'ఁచె నటంచుఁగొఁగలించెను శ్రీ శేషగిరి పతిని సుగ్రీవుఁడు॥ ౫

౪౦. రేగుప్తి రాగము - ఆదితాళము.

పల్లవి-గరుడగమను సచ్చరిత్రము వినవె - గౌరీ సుకుమారి

అనుపల్లవి-సురుచిరాలింగనమునం బరిహృత - గురుకలుషుండై తన రుసుగ్రీవుని పరమదయాదృష్టి గని చిఱునగవున వదనశశి శృంగార శ్రీ మీఱ బరతత్వ మెఱింగి పలికెఁ వా నను- ప్రాకృతు లెఱుంగక రఘుకులుడంచు - కరటులను మా యచేత మోహితులు - గాఁజేతువని పల్కె శ్రీపతి॥ గరుడ॥

లేలెమ్మికవాలితో నని కిజను కీలుగుఱు తెలిసి రిపుఘ్నింతునని మేలుగ హరిపల్కిన కిష్కింధకు మిహిరతనయుఁడ రిగి కురఁచు చా లి సింహనాదము చేసిన రిపు శబ్దము విని రోషారుణనేత్రుఁడై వాలి రా నతని యురమిన జుఁడరిచె వాలి యమునిబోలె వ్రాలుచు సోలుచు నొకరినొకరేచి చాలప్రొద్దు పోరాడివాలిచే దూలి రుధిరములు గ్రక్కుచుఁ జని హరి తో నని యెగపిరాజు తోడఁబడి॥ ౧

రామా ననుజంపింపఁగ దలఁచితి వో మాయన్న చేనటులైన చోనీవె సామీనను పోరిగోనుమని పొగడిన రాముఁడు కడువగచి నే నుసఖా యేమిసేతు మీరిద్దఱొకరూపమై నెరయుట నేయక తడసితి నని సౌమిత్రిగని యిచనికొక గుఱుతిడి యీమాటు బంపుమా యన నతఁడనుపమ హేమపుష్పమాలికయొసఁగిపనుప ధామనిధి సుతుఁడరిగి వాలిఁబిలువ నేమిచోద్యమని యాజికతఁడు పో గా మగనితోఁ దా ర పలికెను॥ ౨

పోవలదు మఱలరాలేవు ఇతఁడు పోరికిఁదిరిగివచ్చునాయనినగి వాలి నే వీరుఁడనై పోకునికి తగదు వేవేలు వచ్చినను నే వెఱవ వేవే గ నతనిప్రాణంబుతోడ జావ నడచి వత్తు ననిననంగదుచేవింటి రాముఁడ కపులకు వచ్చి సీతఁ గోల్పడి ఎడరవిజునితోడ తావహ్ని సాక్షిగా మైత్రి

చేసి నే వాలిని జంపుదుమనినాఁడట దేవదేవుఁ డతని శరణమని సుగ్రీ వుని సచివుఁ జేయుమనె సతి॥ 3

రాముఁడు సాక్షాన్నారాయణుఁడై బ్రహ్మాదిసురలు ప్రార్థించ రఘుకుల సోముడయి జనించె రావణవధకు నామహితునకొరులు స్వజను లు ఏమిలేరబల పొమ్మని తమ్ముని నెదరిపొడువఁ దరువుమరువున నుం డి రాముఁడైంద్రి బాణమేయఁబడె సు త్రామసుతుఁడు సోలి గిరి కొన్న మైమెఱుపు కొంతవడికిఁ దెలిసి గుణ ధాము ధృతజటాస్తోము కువల యశ్యాము లక్ష్మణక పీంద్రాభిరాము రామునిఁజూచి వాలిపలికెను॥ ౪
గరు॥

నాచే నీకపకారమేమిదిన నాథసుతుని వలన నుపకార మేమి రాచనడక తెలియక చేసితివి ఈచేతఁ జంపవచ్చునా బోయవై కాచి పొంచి యేసిన కీర్తియేమి క్షత్రియుఁడవై తేని నన్నెదిర్చిచూచిన య శముగు సీతకొఱకు రవి సుతు శరణను టేమిరామస్వామీ నా చతుర త యెఱుఁగవు రావణు సా న్వయముతో సీతతో నిటకుఁదెత్తుఁదోఁచ దాయె దోసమాయె నీకను దుందుభివైరితో నృపుఁడనియె॥ గరు॥ గి

సకల ధర్మపాలుఁడనై చరింతు శాసింతు విలుకాఁడనై ఖలుల వారక గూఁతురు గోడలు దోడఁబుట్టువు భ్రాతృభార్య పలుకసరియ గునకటా నీవెఱుగక తమ్ముని సతి నతిబలాత్కారమునఁ బట్టినపాతకుని నిన్నుఁజంపిన పాపముల్ రావనిన వాలిసుగ్రీవ హరికిమ్రొక్కి యిక్కఁ దప్పులు వేచుశ్రీపతినీవు జగదీశుఁడవని తెలిసెనన శేషగిరి నికేతనుఁడు శరము వెఱుకవాలి య నింద్యముగుకై వల్యమొందెను॥గరు॥ ౫

౪౧. ఘంటారాగము - ఆదితాళము.

పల్లవి-కోమలారుణ పల్లవ పాణి కోరివినవే శర్వాణి

అనుపల్లవి-భీమ సంగ్రామ హతుఁడైనవాలిఁ జేకొని వానరుల్ శో
కించిరి కోమలి ఘోరముగా శో గకన్నుల బాష్ప ధారల్

భోరున నెలుక తార హారము లురాల కిష్కింధా పు
రి వెడలి నడుమఖుక తార వదనవిజితరాకా తారాపతి నిజప
తిని జేరి వీరాధివీరా ననుబాసి పోయితే రమణ హా హా
యనియడలె॥ కోమ॥ ౧

రామా యేబాణమున నేసితో నానుగని నా బాణమునఁదామ
సింపక నను జంపుమనుచు తరణి సుతుని గని కోపమునస్వామి దయ
నఖిలముగ్గలై నీ కేమిసుఖ మనుభవించు మని భామామణి విలపింప
రాముఁ డామగువ నూరార్చఁ గడఁగెను॥ ౨

ఊరక యేలపొగల శోకమునకు వ్వైరపోయినతతికి నారీసీపతి
జీవుఁడో యీశరీరమో సీమదికి కోరి గుణ భూతేంద్రియములు చేరికలి
గె మేనది తనువు శరీరినిత్యుఁడ చలుఁడెవ్వరి కీరీతి వగచెదని యనెను
హరి॥ కోమ॥ 3

అనఘ తనువు దారువు వలెనడరును చి తాత్మ జీవుఁడు నిత్యుం
డని మొనసిపల్కితివిసుఖదుఃఖముల ననుభవించువా రెవ్వరని వనితా
మణియడుగ రాఘవుండు విని యహంకారాద్యనుబంధమె ఘనసంసా
రము జీవునకు సుఖాసుఖములజ్ఞానములనె॥ కోమ॥ ౪

బలు కోర్కెలుగల వానికి రానివి కలలోదోఁచునెటులటులనే
చెలి యనాద్యవిద్యా సంబంధము లేకహంకృతియంమునసౌ తలఁపే
సంసార మదియె బంధము శుద్ధస్ఫటికమున గెంపునిలుప నెఱుపై
నట్లు మతీంద్రియా కలన నాత్మకు సంసృతి యనె॥ కోమ॥ ౫

జీవుఁడు మనోయుతుఁడయి యడిపోవు తోవఁ బోవును జన్మ
మృతిభావ మొందుచుఁ బుణ్యావశత నా భక్తుల సంగతితోవదెలిసి
మహాదాదులకు నేమేలో బ్రహ్మమని దలఁచునీవు పూర్వ సుకృతమున
ను సేవించి ధన్యవైతివనె హరి॥ కోమ॥ ౬

నాచే బలుకఁ బడిన యీవిధ మా లోచన చేసి సన్మతివయి
యేచి సుఖంపుమన రాముని నుతి యించెఁ దారకయదివినవె ఆచక్రి
మహిమ సుగ్రీవుని కానంద ప్రదమయ్యె నతనిఁజూచి వాలికిక్రియల్
సేయు సూచించి పంచె శ్రీరామచంద్రుఁడు॥ కో॥ ౨

తరణిజుఁడంగద పురస్సరుఁడయి జప్పరమునవాలి తనువుంచిప
రేతోర్వి కేగి దహనా ద్యపర కరణీయములొనరించె పరమాహ్లాద
మున రామపద సరోజాతములు గాంచి మ్రొక్కిన హరినీరుల కెల్లదొ
రదినక రాత్మజుఁడు మంత్రి యంగదుండ నె॥ కో॥ ౩

సిరియు రాజ్యము నీదె నిను సేవించెద నను సుగ్రీవుఁగని హ
రి యరయనీవే నేను రాజవగుమనియానతీయ లక్ష్మణుఁడుపురిత్వరతోఁ
జేరి సుగ్రీవున కలరి పట్టముగట్టి వర్షర్తువున పరఁగ రమ్మనఁజనియె
శేషగిరీశుం డగు శ్రీరాముని యొద్దికి॥ కో॥ ౪

౨౨. యమునరాగము - రూపకము - చాపుతాళము.

పల్లవి-ఫణిశయనునిచరితము విను - దాక్షాయణి భక్తజనప
రాయణీ॥

అనుపల్లవి-గుణనిధులౌ దాశరథులు ప్రహర్షణాచల శిఖర స్థలివిలస
త్ఫలమగుతరు వరవృతమైబహువర్ణ మృగవిహగ సేవితమయి
మణి ఘటితమై - వర్ష వాతసహమగు నొక గుహనుండిరీ
శ్రీనివాసుఁడు నరాకృతిఁ జేకొనినాఁడని - మౌని వరులు
సురలు కరమను రాగమునమానిత ఖగ మృగశరీరులయి
సేవింతురు - పూని యనుదినమురాముని - యహోరా
త్రులుధ్యాన మానసికుఁడయి లక్ష్మణుఁడేకాం - తమున
వికసిత ముఖుఁడయి తగురఘుపతినిజేరియో భానునిభానీచే
మునువిన్న బోధ నేమఱచితిఁ గాన సులభమౌ క్రియాసం
యోగము సెలవిమ్మనియ నె॥ ఫణి॥

చరణములు-ఇనజుఁడ ననుఁబూజించఁగ నంతములే దనిన విను సంక్షేపముగా వినుపింతుగురుదయ ననుపమ మంత్రోపదేశ మేధీమం తుఁడు మొనసి గురునిచేఁ బూజావిధి తెలిసి తగ నను సభక్తికముగా నారాధించి ప్రాత స్నానాదికమగునాహ్నికములొనర్చి శిలాస్థాపన ముఁ జేసి కృత సంకల్పుఁడై గంధకుసుమాదుల ననుప్రతిమాదిపూజ సేయగవలె ననె రాముఁడు॥ ఫణి॥ ౧

నా సన్నిధి భక్తి నేమియొసఁగిన నెమ్మ దినె యలరుదు చాలా భక్ష్యభోజ్యచందనావాసోముఖ పూజాద్రవ్యములు దెచ్చి సిద్ధాసనము న దేవుని ఎదుటఁగూర్చుండి లీలాభా సుర బహిరంతర మాతృకా న్యా సంబులు గేశవాదికము మూర్తి పంజరన్యాసంబులు చేసి హృదబ్జ రవి విమలజీవకళా ధ్యాయిశిలాదులకు కలాసిద్ధి చేయవలెననె॥ ఫణి॥ ౨

హృదయాూ వరణాది పూజలా గమవిధి నొనరించి యర్ఘ్యపా ద్యా చమన మధుపర్కముల ధూపదీపనైవేద్యనీరాజనాది విదితో పచారముల నర్పించ వలెనన్నవదలక షోదశుచు నగ్నిప్రతిష్ఠాపనం బుచేసి యదస్మ్యుక్తమార్గమున హోమము వేల్చిదహనుఁ దప్తసువ ర్ణసముగ మణిభూషణుగ విష్ణుపదస్థితునిగా బుధుల్ సదా భావింతుర నెను హరి॥ ఫణి॥ ౩

బలి పార్షదులకు నిడిన మంత్రజ పముచేసి చెలఁగి విడెమిూనృ త్యగీతవాద్యము లలరఁగ నాముందర స్వస్తివచనాదులు సలిపి నాప్ర సాదము శిరసావహించి హెచ్చి లలి దండమర్పించి కరయుగళి నాపాద జలజంబులు స్పృశించి తలనుంచి మహాసంసృతివలనఁ బ్రోవుమనియు ధ్యానమున జేయునతఁ డిహపరములొందునని శేషగిరి నిలయుఁడను జన్మునకుఁ దెలిపె॥ ఫణి॥ ౪

౪౩. పంతువరాళిరాగము - అటతాళము.

పల్లవి-కలికియలరుల ములికి చిలుకల కొలికి వీనులసుధఁ జిలికి కథ వినవే

అనుపల్లవి-చెలఁగి లక్ష్మణ దేవుని దెలిసి ప్రాకృతునివలె మాయ యలవడ హా సీతా యని నిద్రఁజెందఁడాయెను హరి॥కలికి॥

చరణములు-అచట కిష్కింధాపురిలో హనుమంతుఁ డతి నీతి మంతుఁడగ చలేంద్రుఁడగు సుగ్రీవుని చేరి రాజా ప్రమరత ధనరాజ్యమ్ములుగొని రామచంద్రు మహానుభావుని మఱచి నావు ఖగచరపతి సుతుఁడు తెగిన గతి చెడక రాఘవుని జేరుమువిచికిత్సవలదనిన విభుఁడు పిల్లిపింపుమనెఁ గపులను॥ కలికి॥ ౧

అంజనా సుతుఁ డధిపుని యాజ్ఞ వానరుల రాఁబ నిచిన నఖిల దిక్కులుఁ బిక్కటిల్లఁ గని వీరులు మంజుతర గిరినిభ ధీరులుమహీయు నాకసము భేదిల్ల వచ్చిరంతఁ గంజదళ నేత్రుఁడయితగు కాకుత్స్థకులుఁ డచలమున మణి పుంజ సాను స్థితుఁడయి పొఱలె సీతా విరహార్తిచే॥ కలికి॥ ౨

జానకి హా చంద్రముఖి ప్రాణములు నీమేన నిలిచినవే నన్ను బాసి యిందాక, చల్లనై మా మానవతి నంటి నీకరముల మఱినన్నుఁ దాకుమీ రాకాసుధాకర ; భాను సముఁడాయెఁ జంద్రుఁడు పరికింపు లక్ష్మణా యిదివఱకేపంకజాక్షి దనుజుచేఁబడి. యెటులౌటయెఱుఁగ ననె రాముఁడు॥ కలికి॥ 3

స్త్రీసక్తుఁడై పాన మదదుష్టులచే రాఁడు సుగ్రీవునిఁ ద్రుంతున ని రాఘవుఁడు దోడర ననుఁబంపు తీ వ్రాసి హతునిగఁ జేతునినసుతు నని యనుజుఁడలుగ హరి కడురాయిడి సేయఁదగదో సౌమిత్రి నీవు చ నివాలి వలెఁజెడకు మనుమిఁకఁ. దడవుఁ జేసినఁ జెడుదన దవ శిఖ కరణి పురికి నతఁడరిగెను॥ కలికి॥ ౪

గుణధ్వనిచేయఁగవిని యంగదుఁడు వచ్చిమ్రొక్కిన వేగమీదో
రకు మారాక దెల్పుమనఁ జని కలఁగి పురివాఁకిట నిదె లక్ష్మణుఁడు క
పిరాజా పరాకా యన సుగ్రీవుఁడు దెలిసి మారుతినీవలుక దీర్చి యా
ఘనుని దెమ్మనఁ జని వలగొని కినుక నతవత్సలానుజా వలదని తోడి
తెచ్చెను॥ కలికి॥ ౫

పతిపనుపఁ దారాంగన చని భయభక్తి వినయ సంభ్రమముల
నతిఁజేసి కుశలమే చాలాకోపమేమి అతిభీతుఁడయి హరివిభుఁడు నన్ను
నిచె మిముచేర రాదేవా యని చెయిఁబట్టి సతి యంతిపురికి తోడ్కొ
నిపోయి నతనిఁ గనుగొనిఁ గపిపతి రుమాయుతుఁడయి పాన్పున నుండి
యులికి పడి లేచె వెఱపరి వలె॥ కలికి॥ ౬

మద లోల లోచనుఁడయి మలయు రవిసుతుఁ గని యలిగి రా
మానుజుఁడు పలికె సుగ్రీవా చేసినమేలు పదటఁ గలిపి రుమావధూర
తి పరవశత మఱచియున్నావా కాన వాలిని పదరిపాగ్రిణము గొన్నసి
త ప్రిదరమెనురెమరు చూచుచునున్న దనినరాము కార్య మనఘు యి
తఁడు మఱువఁడనెఁ బావని॥ కలికి॥ ౭

వానరుల నిదె చూడు డెబ్బదిరెండు వెల్వలను గూడుక భా
నుజుఁడు రాఁదలఁచి నాఁడు అని పలికిన పవమానసుతు చతురోక్తుల
గతా మర్షతనున్న రాకొమరు వేడుకొని భానుజుఁడు పూనివందనముఁ
జేసిన వానిఁగౌఁగిట నిడి యూర్మిళాజాని యాసీనుఁడయి సరస పూజ
లు గొనె సఖునిచే॥ కలికి॥ ౮

రామదర్శనలాలసుఁడయి రథమెక్కి లక్ష్మణ కపీంద్రులు రణ
భేరీ మృదంగములు పొరలఁగాఁ గదలి హనూమన్నీలాంగదనలాది భూ
మిరుహ చరణ పతులు గుములుగొని గొల్వఁగాఁజామర సితాతపత్రి
సద్విభవ యుతులయి శేషగిరి ధాముఁడయి రఘుకులాబ్ధి సోముఁడగు
రామవిభుఁ జేరిరి॥ కలికి॥ ౯

౨౨. పంతువరాళిరాగము - ఆదితాళము.

పల్లవి-రామాభిరామ గుణధామ రామకథా సుధా మా ధురి సామాన్యమా॥

అనుపల్లవి-రామునకనతిదూరమే తేరు డిగి వచ్చి సౌమిత్రి రవిసుతులు చేసిననతులు స్వామి కౌఁగిట నిడియర్ఘ్యపూజామాన్యులఁ జేయ హరిపతిహరి వామభాగాసీనుఁడయి రఘురామనృప యిటుచూడు వచ్చినకామరూపుల నగణితులఁ గపుల జితరిపుల ననెను॥ రా॥

చరణములు-మేరు మందర హిమవత్పారియాత్రాది గిరులఁజేరి యుండెడి వీరలు దేవాంశభవులు భూరిశైలాకారులు రణోద్ధారులు సార కరిబలులు దశశత సహస్రియులు విస్తార వారణ సత్వులు నిస్తులులు చారుసౌవర్ణ తనులమలశరీరులణిములు వినీలాకారులిదె గర్వలిడి పరువిడి గణగిన పనికి ప్రాణమీయఁ గోరినారింక వీరుమీయాజ్ఞావశుల భిజ్ఞాయను॥ రామా॥ ౧

గొనకొని భల్లూకకోట్లు గొల్వంగఁదగు నీగుణనిధి జాంబవంతుఁడు నితండు పవనతనయుఁడు హనుమంతుండు నలనీల తారపనస గజ గవయ గ వాక్ష గంధమాదన సుషేణ దధిముఖులు కేసరి ప్రముఖుఁడు వినుమితండు శతబలి దశరథుండీతం డనఘ వాలికొడుకంగ దుఁడితఁ డనుపమానబలాఢ్యులను పనిగొను మనిన నినతనయు నాలింగనము చేసి ముదాశ్రులోచనుఁడయి హరి పలికె ఘనుఁడయి॥రామా॥

ధరణిజ వెదుక వానరులం బంపుము నీ వెఱుఁగ నాకార్యసరణి యనిపలికిన దాశరథియానతిఁ ధరణిసుతుఁ డగచరుల హరిదంతముల కనిచె నవనిజ నడి నెలలో నెఱిఁగింపకున్న వారితుంతునని భేరి మొరయించి యంగద జాంబవద్వానుతహనుమన్నల సుషేణుల శరభమైంద

ద్వివిదుల ననిచె సరస దక్షిణ దిశ కనిలజుని హరిఁబిలిచి ముద్రిక సీత
కొసఁగు మని యొసఁగెఁబొసఁగ॥ రామా॥ ౩

శ్రీరామునిచే నాశీర్వాదములు గాంచి మారుతి ముఖ్యు లరిగి
రి సరిత్కుంజభూధరదుర్గముల్దిరిగి వింధ్యాటవి నీరువట్టున డస్సి నీరప
క్షులు గుహాద్వారము వెడలి రాఁగాఁగని బిలములోఁగా వారేఁగి సిం
హాసనమున నలి వరనిష్ఠతి నున్న యోగిని గని కోరి మ్రొక్కిన మీ
రెవరనుచుఁ జెలియడుగఁగా రామదూతల మన వారిఫలములు గొనఁ
గ సెలవిచ్చె సతి మదిని మెచ్చె॥ రామా॥ ౪

ఫలములతృప్తులయి లలనసీవెవరనిన నలవిశ్వకర్మతనయను హే
మయందురు నను తొలుత నాట్యమునఁ ద్రిణయను మెప్పించినఁ గలిత
సద్వస్తునిస్తులమౌ నీపురమిచ్చె నలినాక్షుఁ డది మొదలీ గతినుందు పొ
దలి యలఘుమతులార యనివారల ననిచి తాఁబోయి శేషాచలనిల
యుఁడగు రఘువరు పదాంబుజ ముల కెరిగి శ్రుతి సూక్తివదను నుతి
సలిపి చెలి బదరి కాశ్రమమునను గైవల్యమొందెను॥ రామా॥ ౫

౭౫, గౌరిరాగము - ఆదితాళము.

పల్లవి-ఇందిరా రమణు చరితము విన వే సుందరీమణి

అనుపల్లవి-మందయానమున జని కపులు మాఁని క్రిందనాసీనులయి
యెటుపోదము ఎందరయుదము సీతననిన వాలి నందనుండ
ను జనకాత్మజను గన్గొనక అందరిగతిమేని ననుజంపు ముం
దుగా రుమాజాని నేనిందు మృతి నొందువాఁడనన నందు
కొందలించె యుందమొందుకు మృతి యనిరి॥ ఇంది॥

చరణములు. రామబాణము గనన భేద్యము జగత్త్రియమునం
దు గలదాచిఱుత యిట్లనుటేమి తెలివివలదా వినుమాచందమును సౌ
మిత్రికన్న నీమీఁదఁ బ్రేమ చాలగలదిఁకొక రహస్యము రాముఁ డ
వఁగ నారాయణుఁడు సీత శ్రీమహిళలక్ష్మణుఁ డాదశేషుఁడు స్వామిపా

ష్ణదులము మనమును వైకుంఠ నివాసులము హరి భూమి భరము మాన్ప దాశరథియై పుట్టెనని దెలిపె నంగదునకుఁ బావని॥ ఇంది॥ ౧

మనము రామకార్య నిర్వాహకులమయిన శుభము గలుగుననిన నందరీ ఘనుని బుద్ధి మెలఁగుటే మేలని చని చని మహేంద్రాచల మెక్కి తరుచరుల్ ఘన మకరకమఠ కర్కట జలూక ఫణి తిమి తిమింగిలాది జలచరాభంగమై తరంగాలింగిత స్వర్గ మనోజ్ఞాంగ వల్లియై తనరు వనధిఁ జూచి భీతిల్లి యది మనము దాఁటుటేడ రావణుఁడేడ ననుచుఁ బ్రాయోపవేశ పరులైరపుడు॥ ఇంది॥ ౨

గిరిగుహ వెలువడి సంపాతి యను ఖగేంద్రుఁడు వానరులఁ గని పోరిగొందు నిరతముఁదిందుకరులవలె నున్నారని పరువిడి రాదుర్మృతి భీతిల్లినవారిఁ జేరిహరి జటాయువెంతసుకృతియై మరణ ముందెననువారి సంపాతి సహోదరుని మృతి దెలియ విని హరి వరులచ్చటికి వచ్చుటయునెఱిఁగి వారును జలధికిరా నరిగి తమ్మునకుఁ దిలోదకము లిడి మరలఁ నతని నప్పుడడిగి రగచరులు॥ నింది॥ 3

నగశిఖరమెక్కి నిక్కి లంకలో నశోకవని నవని సుతఁ గంటి నిది మొగమాటము గాదని పల్కి సంపాతి తగనిట్లను నాతమ్ముని జంపిన పగదీర రావణునిఁ ద్రుంతు పక్షయుగము లేకునికి నెగురలేను చిన్ననాఁడో మహాత్ములార పంతము మీఱఁగ నెగి జటాయువేను రవిమండలోన్నతం బెగురఁ గాను అరుణగభస్తిదీప్తి ఱెక్కలవిసి పొగరడఁగి పడితి నతండువడుటెఱుఁగనని॥ నింది॥ ర

ప్రాణములు మూఁడు దినములకు వచ్చి పరగ శేషశైల వాసుని దయ నేను దెలివొంది చాలా వగసోముఁడను మానిఁజేరంజని మొక్కినఁ గని సంపాతి నీకీవిరూప మొందువచ్చె మేను గృశించుటేమ నిన జగతిలో మీరెఱుఁగని దేమి సంయమిస్వామి యైనవినుమని మధీ

ర చేష్టిత మంతయుఁ దెలుప విని కడలేని యడలూనియున్న నన్నాడించ మునిదలఁచెన నేఁగ పులకు ఖగపతి॥ నిం౦ది॥ ౫

౪౬. పూరిరాగము - ఆదితాళము.

పల్లవి-వినవెరామచరిత్రము దాక్షాయణీ॥ వినవె॥

అనుపల్లవి-మునిచంద్రుండా చంద్రముఁడు తనుదెల్పు రీతి సంపాతియని యెఁగపులతో శోకమూల మీతనువు తనుకారణము కర్మమనుచు॥

చరణములు-నేను దేహి ననే బుద్ధిచేత పురుషుని కర్మమును ఆదిమ యవిద్యవల్ల నేను కాలిన యినుము వలెఁ దాను మాయా యుతుండయి వలలోను గుణమయమై యీ మేను మేనని భ్రమసి తేను తెలివి మట్లను దార సంసార మాయె తానా యవికార దురభిమానమునఁ గర్మములు చేసి ఫలాధి కుండగుచుఁ జెడి తిరుగు జీవుండనె॥ వినవె॥ ౧

యాగాదులుచేసి స్వర్గ భోగ మొంది యాఫలము పోఁగాభువి పయిఁబడనరుండు బాగాచతుర్విధ భోజన సరాగ స్త్రీపురుష సంయోగమున చేతో మయుండయి వేగమె స్త్రీగర్భములోఁగాఁ జొచ్చి నెతుటఁదోగి యొకనాటికలల నడి గట్టియై యైదునాళ్ళగబుగ్గ వలెనై పదియవ దినము రాఁగమాంస పేశలమానని తెలిపె॥విన॥ ౨

పదియేనహములకా మాంసపు పొదినెత్తుట జొత్తిల్లుపిండాకృతియయి యంకురమిఱువది యైదుదినమ్ములకు ష్పతిల్లు నెల మొదలు తల మెడ మూఁపు వీఁపు నుదర మివియైయు పొడము కరపద పార్శ్వకటి జా నూరువు లుదుపై యొనరరెన్నెల లాముదిత గర్భిణి కోర్కె విదితమా మూఁడవ నెలను పొదల నంగసంధులఖిలాంగుళము లుదయమౌ నాల్గు నెలల కనిపలికె॥ 3

తెలి గన్నులు ముక్కుఁ జెవులు బలువన్నెల చాలు నఖముల యిదవ నెలఁ గల్గు నాఱవ నెలను గర్ణబిల గుహ గుదములు పొక్కి యొదవు రోమములును బెన్నెఱు లందముగను మొలుచు నాఱుఁ నెక్కఁటా నెలను ఎనిమిదవ నెలను లలితా వయవోజ్జ్వల షూ నస్థి జ్ఞానియై జీవుండలరి మాతృభుక్త సార మైదవ నెల మొదల సచేతనుఁ డయి కొనునన॥ వినవె॥ ౪

నానాయోనుల జన్మించినేనాలుబిడ్డలకయిహీనవృత్తికిఁ జొచ్చి యునాకుటుంబ భరణమందేనామదినిల్పోఁ గలలో నయినా హరినిదలఁ చ నయితి గాన ననుభవించెద నీసారీ గర్భ నరకము నేను తొలఁగిన మఱచి పోను హరినని శిశువు మేనుకదలి వెడలు మాతృగర్భములో నుంచి పదో నెల హరి దయనన॥ వినవె॥ ౫

తాను బ్రహ్మనందా ద్వయ ఘనతత్వ బోధాత్మగా వినుతా నెఱిఁగిన నజ్ఞాన జనిత మగు మోహ మడంగును గనుక పౌత్రామది నిదిచేకొని తాలిమిఁ జెందు మనె మానియని తాఖగపతివానరులం।గని తద్దయు మొక్కి అక్కలను వార వచ్చె శేషాద్రి నివాసునిదలఁచిన గ్రక్కున భవాబ్ధిఖలుఁడైన దాఁటు భక్తులగు మీకీవనధి యెంతని చనె॥ వినవె॥ ౬॥

౪౭. ముఖారిరాగము - అదితాళము.

పల్లవి-కోరి శ్రీగారి భవ్యచరిత్రము వినవే॥

అనుపల్లవి-వారినిధి వానరముఖ్యులు చేరి దాఁటు దారి గానక తోరి యొకరొకరి మొగములు సారెకుఁ జూచుకొనుచు దైన్య ము దేరనున్న వనౌకసులఁ గని తారకొమరుండుపలికెనల వేర్పడంగ॥ కోరి॥

చరణములు-కదలియిం దెవ్వఁడు గడచి సీతనుగని రాఁగలవాఁ డు వాఁడే మనకిట ప్రాణబంధుఁడా ఘనుఁడె రక్షకుండు రాఘవ స

్రవుల కెలమి చెల్ల తడవువలదు మీమీ బలములు నుడువుఁ డనవుడు
మోదమునఁ గపు లుడుగక పది యేబదలు దొంబది యోజనముల దను
మేమీ జలధి దాఁటఁగ గలమనిన విని జాంబవంతుఁడు యువరాజు
తోఁ బలికె॥ కోరి॥ ౧

మును త్రివిక్రమదేవునకు మువ్యేడుమార్లొనరఁ బ్రదక్షిణముల
నొనరించినా నిప్పుడోదవె వార్ధక్యము దాఁటను జాల్ల శతయోజన
ములు అనిన వాలితనయుఁ డంబుధి దాఁటి చనిన రాఁగలనో రాలెనో
యనెను అనఘ నిను బోమ్మనఁ దగునే యేము బెరసియుండగ ననిఋ
క్షపతి పలికె నంగదుఁ దంతఁ బ్రాయోపవేశము సుఖమవెను॥ కో॥ ౨

బలవంతు హనుమంతుఁ బ్రస్తుతింతా మితఁడు గలుగఁ జింతిల
నేటికి జలధి దాఁటి యాజానకిని జూచి రాఁగలఁ డని డాసిముమ్మాటి
కిం దెలిసి నిన్నెన్నఁ దరమేమముఁగావవలసి పొమ్మనిలతనయ పవనుఁ
డే చెలఁగితోడగు నీకనుచు నాశీర్వాదము లెనసిచేసి యలరించి బ్ర
హ్మపుత్రుని గని యాంజనేయుఁడు త్రివిక్రముపలెఁ బ్రబలె॥ కోరి॥ 3

మారుతి బ్రహ్మాండ మగల నార్చి పలికె నిరధి యుత్తరించి ఆ
రావణునిఁ దుంచి యవనిజఁ దెత్తునో ధీరులార మేలెంచి ఆరాక్షసప
తిఁగట్టి లంకతోనే రాముని సన్నిధికిఁ దెత్తునో త్వరఁగాఁ జేరి త్రిజగ
న్మాతమైన సీతను జూచిరానో యనవుడు పౌరుషము మీఁద నగు నవ
నిజఁ బరికించి రమ్మనిరి కపులందఱును॥ కో॥ ౪

తుహినాద్రి సముఁడత్యద్భుత స్వర్ణవర్ణుఁడు మహితారుణాననుఁ
డు అహికులసార్వభౌ మాభదీర్ఘవాలుఁ డనుపమ సుయశోవిశాలుఁ
డు అహితాంతకుఁడౌ హనుమంతుఁడొప్పె । నామహేంద్రాచల మస్త
కమునఁ జూడ రహిమీఱ శ్రీమదధ్యాత్మరామాయణమున కిష్కింధా
కాండము బహుళార్థమది తెనుఁగించె సుబ్రహ్మణ్యకవి శేషగిరిపతి
పేర॥ కోరి॥ కిష్కింధా కాండము, సంపూర్ణము, ౫

శ్రీ ర స్తు.

శ్రీమదధ్యాత్మరామాయణ కీర్తనలు.

సుందరకాండము.

౭౮. సౌరాష్ట్రరాగము-ఆదితాళము.

పల్లవి-శ్రీరజతాద్రిసదనా వేడుకొ శే-షాద్రీశు చరితము వినవిన

అనుపల్లవి-మారుతి సాగరము శతయోజన దూరమొక నిబ్బరమున దాఁటఁగఁగోరి యానంద కందళితుఁడై శ్రీరామునిభజియించి కపులఁ గాంచి కూరిమి వనచరులారా కనుఁగొనుఁడీ నన్ను లంకఁజేర భూరి వేగమునఁజనిజానకిఁగని పొసఁగవత్తు యశముదెత్తు మీకనియెను॥ శ్రీరజ॥

